
సంపుటి:2 జూన్ -2011 సంచిక - 10

# అద్భుతఘడియ

మాసపత్రిక

ADHBHUTHAGHADIYA

## దైవజనులు శాంతవర్ధన్‌గారి జన్మదిన సభ








ప్రకాశం జిల్లా నుండి కుటుంబం

నేర్పుమయ నజరేయ T.V. కార్యక్రమ దైవ సందేశకులు బిషప్. K.R. సింగ్‌గారితో దైవజనులు




ప్రఖ్యాత T.V. పరిచారకులు అంతర్జాతీయ సువార్తికులు పట్టా రాజ్‌కుమార్ దంపతులతో శాంతవర్ధన్ దంపతులు



# కొత్తపాలెం ఎల్షద్దాయ్ చర్చిలో సభ



## మల్లెపాడు గ్రామంలో సభలు



## తాడికొండ అడ్డరోడ్డులో సభలు



## అనంతపూర్‌లో దైవజనుల బంధువుల వివాహాలలో శాంతవర్ధన్‌గారి వాక్యం








## అనంతపూర్‌లో కుటుంబ ఆశీర్వాదకూడికలలో శాంతవర్ధన్‌గారు దంపతులు





**అత్యవసర ప్రార్థనా సహాయానికి ఫోన్లు : 0863-2354536, Cell : 9848113886**

## అద్భుతఘడియ T.V. కార్యక్రమాలు



| | | | |
|---|---|---|---|
| ప్రతి సోమవారం ఉదయం గం. 6-30 ని.ల కు శుభవార్త T.V. ఛానెల్లో | ప్రతి మంగళవారం ఉదయం గం. 6-30 ని.ల కు ఆరాధన T.V. ఛానెల్లో | ప్రతి శుక్రవారం రాత్రి 8 గంటల నుండి 8.30 ని.ల వరకు రక్షణ T.V. ఛానెల్లో | ప్రతి శనివారం రాత్రి 7.30 గంటల నుండి 8 గంటల వరకు [illegible] T.V. ఛానెల్లో [illegible] |

Regd. No. : GTR/58/2009-2011
RNI. No. : APTEL/2008/26593

To

If undelivered please return to :
ADBHUTHA GHADIYA
P.O. Box - 306,
Kannavarithota 4th Line,
GUNTUR - 522 004. A.P. INDIA

Printed at : Prasanthi Graphics, Kannavari Thota, 4th Line, GUNTUR - 522 004.

# అద్భుతఘడియ

Volume-10, june-2011


Chief adviser




అడ్రస్ :

**అద్భుతఘడియ**

**మాస పత్రిక**

**పోస్ట్‌బాక్స్ -306**

**హేనా మేన్షన్స్**

**222, కన్నావారితోట 4వ లైను,**

**గుంటూరు - 522004.**

A.P. ఇండియా


**సంవత్సర చందా రూ. 200/-లు.**

**విడిప్రతి రూ. 20/-లు**



## సంపాదకీయ శుభసందేశం

**యేసు ప్రభుని ఘనమైననామంలో పాఠకులందరికీ శుభాకాంక్షలు.**

దేవుని కృపవలన దైవజనులు శాంతవర్దన్‌గారి పరిచర్య నానాటికి Qualitativeగా శ్రేష్టమైన రీతిలో వృద్ధిపొందుతూనేవుంది. శారీరకంగా ఎంతో అసౌఖర్యమై వున్నా దైవజనులు ఈమండు వేసవిలో సైతం పశ్చిమగోదావరి, చిలకలూరిపేట,కొత్తపాలెం, ఒంగోలు, ఇంకొల్లు, హైదరాబాద్, అనంతపురం,ఆత్మకూర్, గుంటూర్, విజయవాడ, పొలకంపాడు, తక్కెళ్లపాడు,మల్లెపాడు మొదలైన అనేక ప్రాంతాలలో తమ బృందంతో కలసి విస్తృతంగా పర్యటించి విశిష్టమైన పరిచర్యలు జరిగించారు.

జూన్ నెల మొదటి వారంలో పంజాబ్ రాష్ట్రంలో పరిచర్యకై వెళ్లనున్నారు. దేవుని చిత్తమైతే కనీసం కొన్నిరోజులు విదేశాల్లో సైతం పరిచర్య జరిగించాలని ప్రార్ధనాపూర్వకంగా వారు యోచిస్తున్నారు. మే నెల 22వ తేది వారి జన్మదినం గుంటూరు ఎల్షద్దాయ్ చర్చిలో చాలా నిరాడంబరంగా, ప్రార్ధనా పూర్వకంగా జరిగింది.

పాఠకులు వారి ఆయురారోగ్యాల నిమిత్తం అనుదినం ప్రార్ధించమనవి. నాకున్న శ్వాస బలహీనత నిమిత్తం పెద్ద ఆపరేషన్ అవసరమని వైద్యులు చెబుతున్నారు. దేవుడే నన్ను ముట్టి నన్ను స్వస్థపరచునట్టు పాఠకులు ప్రార్ధించమనవి.

మన పరిచర్యలో 80 శాతం మంది అన్యులే వస్తున్నారు. వారి జీవితాల్లో జరిగిన అద్భుతాలను గూర్చి ధైర్యంగా బహిరంగ సాక్ష్యాలిచ్చి బాప్తిస్మాలు పొంది ప్రభుని వెంబడించడం నిజంగా అద్భుతమైన విషయమే. ఎనిమిది సార్లు అయ్యప్పమాల వేసి శబరిమలై వెళ్లి వచ్చిన హనుమంతరావ్‌గారు అద్భుతఘడియ టి.వి. కార్యక్రమాలు చూసి ఆకర్షింపబడి ఎల్షద్దాయ్ చర్చికి సతీసమేతంగా వచ్చి శాంతవర్ధన్‌గారి ద్వారా యింకా దేవుని వాక్యాన్ని విని యేసే ఏకైక నిజదేవుడని వొప్పింపబడి బాప్తిస్మం పొంది ప్రభుని వెంబడించడం సామాన్యమైన విషయం కాదు గదా! అలాగే కుల్సుంబీబి, రేష్మాబేగం,పటాన్‌బీ పిల్లలు దేవుని మహిమను చూచి బాప్తిస్మం పొంది యేసుప్రభుని వెంబడించడం కేవలం దేవునికృపయే!

ఇంకొల్లులో జరిగిన బహిరంగ సభలలో అనేకమంది ఆర్యవైశ్యులు, కమ్మవారు, నాయుళ్లు వచ్చి శాంతవర్ధన్‌గారి ద్వారా తమ జీవితాల్లో దేవుని మహిమను చూడగలిగామని, ఇంటిలోని యిరత దేవతా పటాలు తీసివేసి యేసుప్రభునే వెంబడిస్తున్నామని సాక్ష్యమివ్వడం చాలా ఆశ్చర్యకరమైన విషయం. లక్షలాది మందిని సమకూర్చి అట్టహాసంగా సభలు (Quantitative) జరపకున్నా, Qualitativeగా యిటువంటి అన్యుల ఆత్మలు మన పరిచర్యలో ప్రభుని అంగీకరించడం ఎంతో ముదావహమైన విషయం.

ఈగొప్ప పరిచర్య దేవుని కృపవలన, మీ అనుదిన ప్రార్ధనలు, ఆర్ధిక సహాయం వలన మాత్రమే కొనసాగుతోందనే విషయం మరువకండి. క్రీస్తునామమును బట్టి మీరు చూపుతున్న ప్రేమకు తప్పక ప్రభువు ప్రతిఫలమిస్తాడు.

గుంటూరు, విజయవాడ మధ్య నిర్మింప తలపెట్టిన **'దేవుని మహిమశాల' (Abode fo God's Glory)** నిమిత్తం మీ కానుకలను ధారాళంగా విరివిగా పంపి దైవాశీస్సులు పొందమనవి.

ఇట్లు
ప్రభువు నందు
మీ షాలి.

**ముఖ్య గమనిక**

పరిచర్య కోసం మీ కానుకలను, క్రాస్‌చేసిన మీ చెక్కులను, డ్రాఫ్టులను Good News Messengers పేరున తీసి రిజిస్టర్డ్ పోస్ట్‌లో M.S.శాంతవర్ధన్, **27-7-5, కన్నావారి తోట 4లైన్,గుంటూరు-52204.** అడ్రస్‌కు పంపండి. ఆన్‌లైన్ ద్వారా డబ్బు పంపేవారు వొక పోస్ట్ కార్డ్ పై ఆ వివరాలను మాకు తెలియచేయాలి.

**ఆన్‌లైన్ అకౌంట్ నెం.:**10145262311
**గుంటూరు S.B.I.** నగరంపాలెం,
బ్రాంచి నంబర్ **4104**
అకౌంట్ హోల్డర్ **M.S.శాంతవర్ధన్**

INDIANOVERSERASBANK(IOB)
chandhramouli nager branch-GUNTUR
Account NO.117801000003663
Account Holder: Good News Messengers

**గమనిక :** Online ద్వారా డబ్బు పంపేవారు ఖచ్చితంగా ఎప్పుడు, ఎంత డబ్బు ఎందుకు మాకు పంపారో వొక Post Card ద్వారా మాకు తప్పనిసరిగా తెలియజేయాలి.

ఈ పత్రిక సంవత్సరమంతా మీ గృహాన్ని దర్శించాలంటే నేడే మీ సంవత్సర చందా రూ. **200/-లు** పంపించమనవి.



బిషప్.డా.శాంతవర్ధన్

# శక్తి చేత కాదు బలము చేత కాదు

"శక్తి చేతనైనను బలము చేతనైనను కాక నా ఆత్మ చేతనే ఈ పని జరుగునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చెను". – జెకర్యా 4:7.

## అనుభవ సాక్ష్యాలతో కూడిన దైవసందేశం

దక్షిణాఫ్రికాకు మేము సువార్త ప్రకటించడానికి వెళ్లడమే వొక గొప్ప మహాద్భుతం. అంతకంటే ఎక్కువ అద్భుతం అక్కడ ప్రభుని చేతులలో మహాబలమైన రీతిలో వాడబడడమే. అంతవరకూ ఆ దేశాన్ని దర్శించిన మహాదైవజనులు దినకరన్‌గారిని గూర్చి, యితర భక్తులను గూర్చి అనేక గొప్ప గొప్ప విషయాలు మాట్లాడ్తుండేవారు. మేమెవరో అపరిచితులం. మీకు వారిని మరిపించగల పరిచర్య వుందా అన్నట్లు మమ్మును పైకి, క్రిందికి చూచేవారు. గుసగుసలు మాట్లాడ్తూ చెవులు కొరుక్కునేవారు. మేము మౌనంగా ప్రభుని స్తుతిస్తూ ఆయన మీదే ఆధారపడి ముందుకు సాగిపోయేవారము.

అమెరికాకు చెందిన వొక గొప్ప వ్యాపారవేత్త మమ్మునా దేశానికి పరిచయం చేశాడు. ఆయనకు తెలిసిన పెంతెకోస్తు సంఘానికి దక్షిణాఫ్రికాలో మాకు సభలేర్పాటు చేసే పనిని పురమాయించాడు.

మేం వెళ్లిన సమయానికి అనేక సంవత్సరాలు జైల్లో నల్లజాతి వారి సమాన హక్కుల నిమిత్తం నిరుపమాన పోరాటం జరిపిన నల్ల సూర్యుడు నెల్సన్‌మండేలా జైలు నుండి విడుదలై ఆ దేశనాయకుడయ్యాడు. దేశం మొత్తం మీద నల్లవారు, తెల్లవారు, కాఫీరంగు ఇండియన్లనే 3 వర్గాలుగా విభజింపవచ్చేమో అనిపించింది నాకు.

మేం వెళ్లినప్పుడు ఆ దేశంలో crime rate అధికంగా వున్నట్లు గమనించాం. కనీసం వాచి కట్టుకొని సముద్రప్రాంతంలో వొంటరిగా సంచరించినా దోపిడికి గురయ్యే పరిస్థితులుండేవి.

కొన్ని చోట్లైతే aparthied policy (జాతి విచక్షణా విధానం) reverseలో పని జేస్తోందా ప్రస్తుత మీదేశములో అనిపించేది మాకు. ఇంతకాలం విచక్షణకు, వివక్షకు, ధనిక వర్గాల దోపిడికి గురైన నల్లజాతి ప్రజలు కొంతమంది (అందరూ కాదు) తమకు స్వాతంత్రం వచ్చింది కదా అని తెల్లజాతి వారి మీద పగ తీర్చుకున్నట్లు అనిపించేది. దిన పత్రికలు చదివితే కార్‌లో పెట్రోల్ అయిపోవడంతో భార్యబిడ్డలను కార్‌లోనే అరణ్య మార్గంలోనే వదలి వెళ్లిన వొక తెల్లవాడు పెట్రోల్ తెచ్చేలోపే కొంతమంది దుండగులు ఆమెను మానభంగం చేసి పిల్లలను హతమార్చారు. వారు, వీరు అని తేడా లేకుండా కొంతమంది స్త్రీలు కూడా అనుదినం మానభంగాలు చేయబడి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు కావడంలాంటి వార్తలు వింటుంటే అసలీ దేశానికి మనమెందుకొచ్చామా అనిపించేది.

భారతీయులు ఆ దేశానికి వొకప్పుడు వ్యవసాయ కూలీలుగా, కార్మికులుగా వెళ్లినా ఈ రోజు మంచి ఉన్నత స్థానాల్లోనే వున్నారు. కొందరు భారతీయులైతే కోటీశ్వరులుగా వున్నారు. అరణ్య ప్రదేశాల్లోని సంఘాలలో సభలు జరిపినప్పుడు సభా నిర్వాహకులు చీకటి పడకముందే మనం పట్నం చేరుకోవాలి పాస్టర్‌గారూ! ఎందుకంటే మనం అడవుల్లో వున్నాం. we are in bushes, Danger! Danger! అని నన్ను హెచ్చరించేవారు. Though we are in the Bushes, we are not ambushed. God's angels are with us అని ధైర్యం చెప్పేవాన్ని.

కొన్ని చర్చి బిల్డింగులు మాకు చూపుతూ 'until recently they were white Churches'అని చెప్పేవారు. అంటే యిటీవలి కాలం వరకూ అని తెల్ల సంఘాలు అని చెప్పేవారు. అంటే నల్లవారిని ఆరాధనకు ఆ సంఘాలలోనికి రానిచ్చేవారు కాదు.

అలాంటి వొక సంఘంలో తెలియక నల్లజాతి బాలుడొకడు చర్చిలోనికి వెళ్తే అతన్ని అక్కడి పెద్దలు మెడపట్టి బయటికి తోసేశారట. ఆ బాలుడు చర్చి బయట నిలబడి ఏడుస్తుంటే ధగధగలాడే తెల్లని బట్టలు వేసుకున్న వొక వ్యక్తి వచ్చి ఎందుకేడుస్తున్నావని అడిగితే ఆ బాలుడు వాళ్లు నన్ను లోనికి రానివ్వడం లేదు అని చెప్పాడట. దానికి నీవు బాధపడనక్కర్లేదు వారు నన్ను కూడా రానివ్వడం లేదు చాలా సంవత్సరాల నుండి నేను కూడా లోపలికి వెళ్లాలనే ప్రయత్నిస్తున్నాను అని చెప్పాడట. అందుకా బాలుడు ఆ వ్యక్తిని 'మీరెవరండి' అని అడిగితే ఆయన నేను **'యేసుప్రభువును'** అని పలికి అంతర్ధానమై పోయాడు.

ఇది కేవలం వొక ఛమత్కారమైన కథే కావచ్చును కానీ ఇది నేటి అనేక నామకార్ధ సంఘాలకు సాదృశ్యంగా వుందని నమ్ముతున్నాను.

London లో మాదిరి దక్షిణాఫ్రికాలో కూడా నర్మగర్భితమైన రీతిలో ఇస్లాం వ్యాపిస్తోందనే నేను భావించాను. నెల్సన్ మండేలా జైల్లో వున్నప్పుడు వొక ముస్లిం నాయకుడాయనను ఎంతో ఆదరించినందును బట్టి ఆయనకు ఇస్లాం మతం అవలంబించే వారి పట్ల కూడా కొంత soft corner వున్నట్లు కొందరు చెప్పారు. ఒక పెద్ద నగరంలో పట్టణమంతా కనిపించేలా 'The Last Testement is KHORAN' చివరి దైవం ఈ లోకంలో ఖురాను మాత్రమే అని అర్ధం ధ్వనించేలా పెద్ద బోర్డు కనిపించింది. ఆఫ్రికా జాతివారు నిజంగా పులుల వంటి వారే. ఇస్లాం కొరకు పోరాడడానికి అటువంటి యోధులు ఎంతైనా అవసరమని వారి నాయకులలో అనేకుల అభిప్రాయమని చెప్పారు. పేదరికంలో, దారిద్ర్యంలో అనాగరిక జాతులుగా పరిగణింపబడిన వారికి అరబ్ దేశాల నుండి ఆర్ధిక సహాయం, ఇస్లాం మతం యిచ్చే సామాజిక ఆధిక్యత అనేక మంది నల్లజాతి యువతను ఆకర్షించడంలో విడ్డూరమేమి లేదు.

అస్సలు ప్రపంచ ప్రఖ్యాతి చెందిన Dancer పలుకోట్లకు అధిపతియైన క్రైస్తవుడు మైఖెల్‌జాక్సన్ ఇస్లాం మతాన్ని అవలంబించడం ద్వారా ఇస్లాం మత ప్రభావాన్ని మనం గుర్తించగలం. ప్రపంచ ప్రఖ్యాత మల్లయుద్ధ ప్రవీణుడు కూడా ఇస్లాం మతాన్ని స్వీకరించాడు.

క్రైస్తవులలో వుండే కుల,మత,వర్గాలు, సంఘ విభేధాలు, ధనిక,పేద వ్యత్యాసాలు యితర మతాల ముందు ఆ మతాన్ని నీరసిల్ల జేస్తున్నాయ్. కానీ కేవలం దేవుని వాక్య ప్రభావాన్ని బట్టే నేడు క్రైస్తవ్యం అన్నీ ఆటుపోట్లను నిలద్రొక్కుకొని ఈ నాటికి ప్రపంచ వ్యాప్తంగా అనేకులను క్రీస్తు పాదాల దగ్గరకు ఆకర్షించగలుగుతోంది. వొక మత వ్యవస్థగా క్రైస్తవ్యం విఫలమైంది. క్రీస్తు సజీవుడు కాబట్టి క్రీస్తు మార్గమైతే ఎన్నటెన్నటికీ పటిష్టంగానే వుంటుంది. సత్యమేవజయతే, చివరికి ఏనాటికైనా సత్యమే గెలుస్తుంది. **'నేనే మార్గము, సత్యము, జీవం'** అని ప్రభువు సెలవిచ్చారు. ఈ లోకంలో ఆయనకు సాటియైన వారెవ్వరూలేరు. కొన్ని మతాల్లో నిజమని అబద్ధాన్ని విశ్వసించి లక్షలాది మంది తీర్ధయాత్రలు చేసే చోట ఆ దేవస్థానం వారే ఇది పరలోకమునుండి దాగివచ్చే కాంతికాదు, మానవజనిత వెలుగే అని హైకోర్టుకు తెలపడం దిగ్భ్రాంతికరమైన విషయం.

The defender of christian faith అని పేరు పొందిన British దేశం, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం నేడు అధోగతిలో వుండటానికి కారణం రాజవంశంలో నశించిన నైతిక విలువలే కారణం. డయానా వివాహ జీవితానికి వెలుపట వొక ముస్లిం ధనికునితో సంబంధం కలిగి వుంటే ఆమె భర్త వ్యభిచారాత్మ కలిగి యింకొక వివాహితతో సంబంధం పెట్టుకున్నాడు.

మేము ఎక్కువగా భారతీయులుండే చర్చిలలో, జులు తెగ వారి సంఘాలలో పరిచర్య చేసే వాళ్లము. నెమ్మదిగా మా పరిచర్యను స్దానికులు గుర్తించడం ప్రారంభించారు. అంతే! ప్రతిరోజు సభలు కావాలనే demands పెరిగిపోయాయ్. ప్రతి ఆదివారం నేను 4 సంఘాలలో వాక్యం చెప్పాల్సి వచ్చేది. పెద్ద పెద్ద వేదాంతులు, వేదాంత కళాశాలకు చెందిన వారు నన్ను ఇంటర్వ్యూ చేసి ఆనరరీ డాక్టరేట్ యివ్వాలని తీర్మానించారు. నేను 300 పాటలు వ్రాశానని, అనేక పుస్తకాలు వ్రాశానని అనేక దేశాల్లో లక్షలాది మంది సువార్త అందించానని విని వారు చాలా ఆశ్చర్యపోయారు.

జులు తెగ వారికి సంగీతమన్నా, నాట్యమన్నా చెవి కోసుకుంటారు. వారిలో అనేకులు తమ శరీరాన్ని లయబద్ధంగా వూపుతూనే మాట్లాడ్తుంటారు.

'జేకి' key board వాయిస్తుంటే వారు అదిరిపోయేవారు. ఈ చిన్న key board లో నుండి యిన్ని వాయిద్యాలను, తపలాను, drums ను వొకేసారి ఎలా వాయిస్తున్నాడా అని key boards అన్నిటినీ పరిశీలించి చూసి వారలా వాయించాలని చూసి విఫలమై పోయేవారు. దాంతో వారు నాకుమారుడు, music director జేకి వ్రేళ్లు తీసుకొని ముద్దుపెట్టుకొనేవారు. భుజాల మీది కెత్తుకోవడానికి ప్రయత్నించేవారు.

ఇక నేను భోదిస్తుంటే, అనేకులు యిలాంటి లోతైన భోదలు మేము వినలేదు అని మొహం మీదే పొగడ్తుండే నాకు చాలా సిగ్గేసేది. టి.వి. వారు ఇంటర్వ్యూ చేయడానికొస్తే జేకి బయటికి రాకుండా Bath room లో దాక్కున్నాడు. అప్పుడతనిది చిన్న వయసు. అతడు చాలా సిగ్గరి అని సమర్ధించేవాన్ని.

కొంతమంది కోటీశ్వరుల కుమార్తెలు నా వద్దకు వచ్చి మీకుమారునితో మాట్లాడవచ్చా?' అని అడిగేవారు. దానికే ముంది బంగారంలా మాట్టాడండి అని చెప్పేవాన్ని. కానీ వారితో మాట్లాడ్డానికి జేకి తెగ సిగ్గు పడిపోయేవాడు.

నెమ్మదిగా ఆదివారాలలో సినిమా హాల్స్‌లో Morning shows రద్దు చేయించి ఆ సమయంలో 'Father & Son Team' from India come & be Blessed అని పెద్ద పెద్ద hoardings పెట్టి సభలు జరిపేవారు. అంతలోనే మా 40 రోజుల వీసా అయిపోయింది. కానీ బలవంతంగా passports తీసికెళ్లి మళ్లీ యింకొక నెల నిమిత్తం మా వీసాలు పొడిగించారు.

లేదు, లేదు మేం వెళ్లాలి. ఇండియాలో మా సంఘం వుంది. మా సేవ కోసం ఎదురుచూస్తుంటారు అని చెప్పినా

సభల నిర్వాహకులు వినలేదు. 70 రోజులైం తర్వాత కూడా కొందరు మిక్కిలి ధనవంతులు మా దగ్గరకు వచ్చి వొకవేళ మీరు ఇండియాకు తప్పదనుకుంటే వెళ్లండి. మీకుమారుడు జేకిని మాత్రం యిక్కడే వుంచి వెళ్లండి. మాకుమార్తెలు ఆయన వద్ద key board నేర్చుకోవాలని ఆశిస్తున్నారని చెప్పారు. దక్షిణాఫ్రికాలోని కులీన యువతులు ఆరీతిగా 'జేకి' వైపు ఆకర్షింపబడడం చూసి కొందరు యువత గుర్రుగా వుండేవారు. జేకికేమైనా హాని కలుగుతుందేమో అని భయపడేవాన్ని ఎట్టి పరిస్థితుల్లో కూడా జేకిని దక్షిణాఫ్రికాలో వదలి వెళ్లడం కుదరదని చెప్పాను.

ఇంత గొప్ప వైభవంగా పరిచర్య జరుగుతున్న నా హృదయంలో ఏదో వొక మూల కీడు శంకిస్తూనే వుంది. కారణమేంటో తెలియదు. సభలు వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేయడానికి కో-ఆర్డినేటర్‌గా వొక తమిళయన్ పాస్టర్‌ను నియమించారు. ఆయన సతీమణితో పాటు కొన్ని సభలలో పాల్గొనేవాడు. దక్షిణాఫ్రికా వజ్రపు గనిలో పనిచేసే వారెవరో నాకొక వజ్రపుటుంగరాన్ని కొనిచ్చి తొడిగే సరికి ఆ సభల నిర్వాహకుని వైఖరిలో చాలా చాలా మార్పు వచ్చేసింది. 'నాట నుండి సౌలు దావీదు మీద విషపు చూపు' నిలిపినట్లు ఆరోజు నుండి యితర నాయకులతో మంతనాలు చేయడం ప్రారంభించారు. మన సంఘాలకు చెందిన వారే మనలను మించి ఎక్కడ్నుండో వచ్చిన వీళ్లను వేలం వెర్రిగా యింత ఘనపరుస్తున్నారు. ఈ విషయంలో ఏదో వొకటి మనం చేయాలనే విషబీజాన్ని నాయకుల మనసులో నాటాడు.

ఒక రోజు వొక కోటీశ్వరుడు నన్ను, జేకిని తన ఇంటికి ఆహ్వానించి ఆతిధ్యమిచ్చాడు. సభల నిర్వాహకుడక్కర్లేదు, మీరిద్దరే రావాలని పట్టుబట్టాడు. కార్ వారి బంగళా ముందుకు రాగానే కార్‌లో నుండే remote నొక్కగా ఇంటి తలుపులు బార్లాగా తెరచుకున్నాయ్. బయటికి సామాన్యంగా కనిపించినా ఇంటిలోని వైభవం చూసిన తర్వాత నా నోట మాట రాలేదు. మీ పరిచర్యకు నిరంతరం సహాయం అందించాలని వుంది, నేను ఇండియాకు మీ వద్దకొస్తానని ఏవేవో మాట్లాడాడు. మేం ఏమి సమాధానమియ్య లేదు.

ఈ విషయం తెలిసి మరుసటి రోజు అంతకంటే కోటీశ్వరుడు, వారు రెడ్లు, అనేక తరాల క్రితం వారక్కడ స్థిరపడిపోయారు. హిందువులు. వారికక్కడ పెద్ద బట్టల మిల్లులు వున్నాయ్. వారి కుమారుడు కోడలు కొద్దిగా క్రైస్తవ్యంలో ఆసక్తి కలిగి అప్పుడప్పుడు churchకి పోవడాన్ని బట్టి ఆయన కూడా చర్చిలకు భూరి విరాళాలిచ్చేవాడు. ప్రతి సంవత్సరం తప్పని సరిగా తిరుపతికి వచ్చి మ్రొక్కుబళ్లు చెల్లించి పోతాడట. ఆయన కొడుకు, కోడలు మమ్మును గూర్చి పరిచర్యను గూర్చి చెప్పడం వలన వారింటిలోనే ఇష్టమొచ్చినన్ని రోజులుండమని మమ్ముల్నాహ్వానించాడు.

మరుసటి రోజు వాళ్ల బట్టల మిల్లుకు మమ్ములను తీసికెళ్లి వొక ఆల్బం లాంటిది జేతికిచ్చాడు. అందులో వందలాది డిజైన్లుండే బట్టల ముక్కలు, రంగుల రంగులవి వున్నాయ్. ఈ రంగుల్లో, ఈ డిజైన్లలో మీకేమి నచ్చాయో చెప్పమని మమ్ముల్ని బలవంతం చేస్తే ఏవే 2,3 select చేశాం. వారి మిల్లుల్లో 2,3, రోజుల్లోనే వాటిని నేయించి మాకిచ్చారు. మాకు మహాద్భుతమనిపించింది.

వారి Bath roomలో వున్న కొళాయిలు 18 క్యారెట్ల బంగారంతో చేసినవి. కొందరు మాతో ఏమన్నారంటే 'మీరు రెడ్డిగారి అభిమానాన్ని చూరగొన్నరంటే మీ రొట్టె విరిగి నేతిలో పడ్డట్లే. ఇక మీ పరిచర్యకు ఏలోటు వుండదన్నారు.

వారాంతంలో రెడ్డిగారు నాతో మాట్లాడ్తూ 'దేవుండ్లందరూ వొకటే. మనం వారిని వేరు వేరు పేర్లతో పిలుస్తాం. అంతే! ఏమంటారు pastor గారూ అన్నారు నాతో. నేను మౌనంగా వుంటే పోయేదేమో. వుండలేక పోయాను. యేసుప్రభునికి యితర దేవతలనబడిన వారి మధ్య ఎంత వైరుధ్యముందో ఆయనకు అరగంట సేపు వివరించాను. ఆయన మొహం జేవురించింది.

To cut short the story యింత సేవ జరిగించినా దాదాపు వట్టి చేతులతోనే మేము ఇండియాకు తిరిగి వచ్చాము. సహాయము చేస్తామన్న వారు గూడా వెనక్కి తగ్గారు. సభలేర్పాటు చేసిన వారు కూడా ఆ సంఘం భవిష్యత్తులో ఇండియాలోని పేద పాస్టర్లకు సహాయం అందించాలి కానీ మాలాంటి ధనిక మిషనరీలకు కాదని తీర్మానం చేసిందని చెప్పారు. అయినా మనుష్యులను సంతోష పెట్టువాడనైతే నేను దేవుని దాసుడను కాకయేపోదును'(గలతీ 1:10).

---


**సమృద్ధిజీవం ఉచిత కరస్పాండెన్స్ కోర్సులు**

'సమృద్ధిజీవం' ఉచిత కరస్పాండెన్స్ కోర్సులు(తెలుగు, ఇంగ్లీషు భాషలలో)చేయదలచినవారు నేడే మాకు మీ అడ్రస్‌తో పాటు ఫోన్ నంబర్‌ను సవివరంగా నేడే మాకు వ్రాయండి

మా అడ్రస్: సమృద్ధిజీవం కోర్సులు,శ్రీ. M.S.విక్రాంత్ వర్ధన్,డైరెక్టర్, పోస్ట్‌బాక్స్318, గుంటూరు-522004.



# సత్య సాక్ష్యాలు

## 1.పరిక్షలో ఘన విజయం

నాకు సోషల్ స్టడీస్ అంటే చాలా భయం. పరీక్షలప్పుడు భయంతో పాసైతే చాలులే అనుకొని శాంతవర్ధన్ అంకుల్ గారిచే ప్రార్ధన చేయించుకున్నాను. అంకుల్ గారి బలమైన ప్రార్ధనను బట్టి నాకు సోషల్ స్టడీస్ పరీక్షలో 84 శాతం మార్కులు వచ్చాయి. దేవునికే మహిమ కలుగును గాకు. నా నిమిత్తం ప్రార్ధించిన అంకుల్ గారికి నా హృదయపూర్వక వందనాలు.

---కుమారి.మాధురి,రెంటచింతల.



## 2.మరణం తప్పించి నన్ను జీవింపచేశాడు

సెప్టెంబర్ మాసంలో నేను జ్వరంతో హాస్పటల్‌కి వెళ్తే మందులు యిచ్చి పంపించారు. ఆ సాయంత్రానికల్లా నాకు యూరిన్ రాక ఎంతో నొప్పితో ఉదయం వెళ్లిన హాస్పటల్‌కే వెళ్తే నన్ను పరీక్షించి కిడ్నీలు పాడైపోయాయి. గుంటూరుకు తీసుకొని వెళ్లండి మేము ఏమి చెప్పలేము అని డాక్టర్లు చెప్పారు. వెంటనే నన్ను గుంటూర్ హాస్పటల్‌కి తీసుకొచ్చారు. డాక్టర్లు పరీక్షించి కిడ్నీలు పాడైపోయాయి అంతేగాక అందులోనే పసికర్లు కూడా అయినాయి. ఇప్పుడైతే మేము ఏమీ చెప్పలేము అని 17 రోజులు ఆస్పత్రిలోనే వుంచారు. యీలోగా మా అమ్మ వాళ్లు గుంటూరులో వున్న శాంతవర్ధన్ అయ్యగారి వద్దకు వచ్చి నా పరిస్థితి అంతా చెప్పి నా కోసం ప్రార్ధన చేయించి శాంతవర్ధన్ అయ్యగారు నా నిమిత్తం ప్రార్ధించి యిచ్చిన ప్రార్ధనా తైలాన్ని తెచ్చి నాకు వ్రాసి, నా నోట్లో వేసి ప్రార్ధన చేశారు. అద్భుతంగా నాకు విడుదల, స్వస్థత కలిగింది.17రోజులు I.C.U.లో వుండి అసలు బ్రతకడనుకున్న నాకు దేవుడు జీవాన్ని పోసి నన్ను మరలా బ్రతికించాడు. ఇదంతా శాంతవర్ధన్ అయ్యగారి ప్రార్ధనా ఫలితమే. అందును బట్టి శాంతవర్ధన్ అయ్యగారికి నా హృదయపూర్వక వందనాలు. నన్ను జీవింపచేస్తున్న దేవదేవునికి మహిమ,ఘనత కలుగును గాక!

--బాబు, తురిమెళ్ళ(అమృతలూరు)



## 3.డిస్టింక్షన్‌లో పరిక్ష పాసయ్యాను

నేను ఇంటర్ చదువుతున్నాను. 2010లో మా నాన్న గారికి ఆరోగ్యం బాగాలేక , మా కుటుంబంలో నెమ్మదిలేక, శాంతిలేక, సమాధానంలేక అసలు పరీక్షలు వ్రాయగలనా వ్రాసినా పాస్ కాగలనా అనే సందేహంలో, మనస్థాపనతో శాంతవర్ధన్ అంకుల్‌గారితో ప్రార్ధన చేయించుకొని, ప్రతి పరీక్షకు వెళ్లే ముందు అంకుల్‌గారిలో ప్రార్ధన చేయించుకొనే దాన్ని. ఎంతో కృంగిన స్ధితిలో పరీక్షలు వ్రాసాను. కానీ దేవుడు అద్భుతంగా శాంతవర్ధన్ అంకుల్‌గారి ప్రార్ధనల ద్వారా నాకు విజయం దయచేశాడు.ఇంటర్ రెండు సంవత్సరాలు నాకు 80% వచ్చింది. నాకోసం భారంతో ప్రార్ధించిన శాంతవర్ధన్ అంకుల్ గారికి నా హృదయపూర్వక వందనాలు. దేవునికే మహిమ కలుగును గాక! ఇప్పుడు మా డాడి అరోగ్యం కూడా కుదుటపడి ఆరోగ్యంగా వున్నారు.

---కుమారి.బ్లెస్సీ,ఏలూరు.



## 4.మహాద్భుతమైన స్వస్థత-వివాహదీవెన

మేము ఎంతో కాలంగా శాంతవర్ధన్ గారు నిర్వహించే ఆల్ నైట్ ప్రేయర్‌కు వస్తున్నాము. దేవుడు నా జీవితంలో, నా కుటుంబ జీవితంలో, నా బిడ్డల పట్ల ఎన్నో మేలులు చేశాడు. నాకు 4 పాపలు. వారి చదువులలోదేవుడు సహాయం చేశాడు. మా రెండవ పాపకి ఈ మధ్య ఆరోగ్యం బాగాలేక ఆసుపత్రికి తీసుకొని వెళ్తే డాక్టర్లు సెరిబ్రల్ మలేరియా అని, చివరి దశలో వుంది ఏమి చెప్పలేము అది మెదడుకి చేరింది కాబట్టి బ్రతుకుతుందన్న గ్యారెంటీ లేదు అని అన్నారు. మేము ఎంతో కంగారు పడి ఏం చేయాలో పాలుపోక గుంటూరు హాస్పటల్‌లోనే పాపని పెట్టి శాంతవర్దన్ అయ్యగారి వద్దకు వచ్చి పాప పరిస్థితంతా చెప్పి పాపకోసం ప్రార్ధించమని కోరాము. అయ్యగారు వెంటనే స్పందించి నా బిడ్డ కోసం ఎంతో భారంతో ప్రార్ధించి, మమ్మునెంతో ధైర్యపరచి పంపారు.అయ్యగారి ప్రార్ధనల వలన నాపాప కోమాలోనుండి అద్భుతంగా బ్రతికి బయటపడింది. సమస్త ఘనత,మహిమ దేవునికే కలుగును గాక! అంతేగాక మరలా అపాపకే గొంతుకు గడ్డలు వస్తే డాక్టర్లు ఆపరేషన్ చేయాలని సెలైన్ పెట్టగా అరోజు కాదని మరుసటి రోజుకి వాయిదా వేశారు. వెంటనే మేము ఆ సెలైన్‌ది చేతికి అలానే వుంచుకొని శాంతవర్ధన్ అయ్యగారి వద్దకు పాపను తెచ్చి ఈపాపకే ఇలా మాటి మాటికి ఏదో వొకటి వస్తోంది దయచేసి పాప అరోగ్యంగా వుండులాగున ప్రార్ధించమని అయ్యగార్ని కోరాము. అయ్యగారు పాపకి అనారోగ్యం కలిగిస్తున్న అపవాదిని, బలహీన పరచే దురాత్మ శక్తులను గద్దిస్తూ ప్రార్ధించారు. అద్భుతంగా స్వస్థత చేకూరింది. ఆపరేషన్ లేకుండగే గడ్డలు పోయాయి. ప్రార్ధించిన అయ్యగారికి నా వందనాలు. ఇంతగొప్ప అద్భుకార్యం చేసిన దేవునికి మహిమ కలుగును గాక.పెద్దపాప వివాహ విషయంలో కూడా మేము ఎన్నో ప్రయత్నాలు చేశాము. కానీ దేవుని చిత్తాను సారంగా దేవుని సేవ చేస్తున్న బిడ్డను నా కుమార్తెకు భర్తగా దయచేశాడు. ఇదంతా

శాంతవర్ధన్ అయ్యగారి ప్రార్థనల ఫలితాలే. నాకు అల్లుడుగా వచ్చిన బిడ్డ కూడా శాంతవర్ధన్ గారి ప్రార్థనల ద్వారా పుట్టిన బిడ్డే. వారి తలిదండ్రులకు 4గురు ఆడపిల్లల తర్వాత బాబుకావాలని శాంతవర్ధన్ అయ్యగారితో ప్రార్థన చేయించుకోగా పుట్టాడట. దేవునికే మహిమ కలుగును గాక!మా కోసం నిత్యం ప్రార్థిస్తున్న శాంతవర్ధన్ అయ్యగారికి నా ప్రత్యేక వందన కృతజ్ఞతలు.

---శ్రీమతి.సువార్తమ్మ, చింతలపూడి.



## 5.ప్రార్థన నూనె ద్వారా పంటపొలాల్లో అధికదిగుబడి

మేము శాంతవర్దన్ గారు నిర్వహించే ఆల్‌నైట్ ప్రేయర్‌కి వస్తాము. తద్వారా ఎన్నో మేలులు పొందుకున్నాము.ముఖ్యంగా మా యొక్క మిరపతోటలో మిర్చి వేశాం. దిగుబడి తక్కువగా ఎకరానికి 10క్వింటాలు కూడా అయ్యిద్దో లేదో అనుకొని ఎంతో నిరాశతో వుండగా గుంటూరు శాంతవర్ధన్ అయ్యగారి వద్దకు (ఆల్‌నైట్ ప్రేయర్) వచ్చి అయ్యగారితో ప్రార్దన చేయించుకొని అయ్యగారు ప్రార్థించి యిచ్చిన ప్రార్థనా నూనెను తీసుకొని వెళ్లి, ఆ నూనెను మిరప చేనులో చల్లాము. అంతేగాక నాకు 4 లక్షలు అప్పువుంది. దాన్ని ఎలా తీర్చాలో, ఈ పంట కూడా సరిగా పండటంలేదు అని బాధతో, వేదనతో మరలా అయ్యగారికి ఫోన్‌చేసి ప్రార్థన చేయించుకొన్నాము. అద్భుతంగా ఎకరానికి 10క్వింటాలే పండుతుందనుకొన్న నాకు, నేనే నమ్మలేనంతగా ఎకరానికి 24 క్వింటాళ్లు పండాయి.దేవునికే మహిమ కలుగును గాక. అంతేగాక నాయొక్క 4లక్షల అప్పుకూడా నాకు ఆ మిరప పంట మీద వచ్చిన 6లక్షల పైకంతో తీరిపోయింది. నాకున్న అప్పులన్నీ తీరిపోయాయి. సమస్త మహిమా ప్రభావం దేవునికే కలుగును గాక. నా నిమిత్తం, నా మిరప పంట నిమిత్తం ప్రార్దించిన శాంతవర్ధన్ అయ్యగారికి నా హృదయ పూర్వక వందనాలు చెల్లిస్తున్నాను.

---శ్రీ.నరేంద్రబాబు,అనంతవరప్పాడు.



## 6.ఫోన్‌లో చేసిన ప్రార్థన ద్వారా అద్భుత స్వస్థత

మా మామయ్యకు పక్షవాతం వచ్చి బి.పి చాలా తక్కువ అయిపోయి అసలు ఏ మాత్రం నడువలేని స్థితిలో హాస్పటల్‌లో చేర్చగా డాక్టర్లు పరీక్షించి నడుస్తాడన్నా నమ్మకం చెప్పలేదు. మేము వెంటనే శాంతవర్ధన్ అంకుల్ గారికి ఫోన్ చేసి ప్రార్థన కోరగా వెంటనే స్పందించి మా మామయ్య కొరకు ఎంతో భారంతో ప్రార్థన చేశారు. ఆ ప్రార్దనా ఫలితమే దేవుడు మామామయ్య విషయంలో ఎంతో అద్భుతకార్యం చేశాడు. డాక్టర్లైతే అసలు నడవటం అసాధ్యం అన్నారు. కానీ అసాధ్యాన్ని సాధ్యపరచే దేవుడు మన యేసయ్య అని చెప్పటానికి మా మామయ్య నడవటమే వొక నిదర్శనం. ఇప్పుడు చాలా ఆరోగ్యంగా వున్నాడు. చక్కగా నడుస్తున్నాడు. దేవునికే మహిమ కలుగును గాక! మా మామయ్య నిమిత్తం ఎంతో భారంతో ప్రార్థించిన శాంతవర్ధన్ అంకుల్‌గారికి నా హృదయపూర్వక వందనాలు సమర్పించుకుంటున్నాను.

--శ్రీమతి.మధులత,ఖమ్మం.



## 7.సూపరింటెంట్ ఇంజనీర్‌గా ప్రమేషన్ దీవెన

మా పెద్దపాప ఉషారాణి గుంటూరులో శాంతవర్ధన్‌గారు నిర్వహించే ఆల్‌నైట్ ప్రేయర్‌కి క్రమంగా వచ్చి ఎన్నో మేలులు పొందింది. అలాగా నన్ను కూడా, నాన్నా మీరు కూడా గుంటూరుకు శాంతవర్ధన్ అంకుల్ దగ్గరకు వచ్చి ప్రార్దన చేయించుకోండి అని చెప్పింది. దాంతో నేను, నా కుటుంబసమేతంగా వచ్చి ప్రార్దన చేయించుకున్నాము. నేను executive Engineer గా పని చేస్తున్నాను. నాకు ప్రమోషన్ వచ్చేలాగా ప్రార్థన చేయమని కోరగా శాంతవర్ధన్‌గారు నా ప్రమోషన్ గురించి ప్రార్థించి నీకు ప్రమోషన్ వస్తుంది అని చెప్పినారు. అయ్యగారి ప్రార్థన ఫలితంగా ప్రమోషన్ లిస్ట్‌లో నా పేరు వుంది.దేవుడు నాకు superindent Engineer గా ప్రమోషన్ ఇచ్చాడు. దేవునికే మహిమ కలుగును గాక! నా ప్రమోషన్ నిమిత్తం ప్రార్థించిన శాంతవర్ధన్‌అయ్యగారికినాహృదయపూర్వక వందనాలు.

---వీరరాజు,ఖమ్మం.



## 8.నర్సింగ్ పరిక్షల్లో విజయం

నేను మొదటి సారి శాంతవర్ధన్ అంకుల్ నిర్వహించే ఆల్‌నైట్ ప్రేయర్‌కు వచ్చాను. నేను స్టాఫ్ నర్స్ ట్రైనింగ్ చేస్తున్నాను. అంకుల్‌గారిని నేను నా పరీక్షలలో పాస్ అవ్వాలని ప్రార్థనచేయమని కోరాను. అంకుల్‌గారి ప్రార్థన ద్వారా నేను మొదటి,రెండవ సంవత్సర పరీక్షలలో ఫస్ట్ క్లాస్‌లో విజయం పొందాను. దేవునికే మహిమ కలుగును గాక! నా నిమిత్తం ప్రార్థించిన శాంతవర్ధన్ అంకుల్ గారికి నా ప్రత్యేక వందనాలు తెలియజేస్తున్నాను.

---కుమారి. రత్నకుమారి,తిరుమెళ్ళ.

## 9. వ్యాపారంలో దీవెన



మాది ఇంకొల్లు. మేము అన్యులం. నేను శాంతవర్ధన్ అంకుల్‌గారు నిర్వహించే ఆల్‌నైట్ ప్రేయర్‌కి వస్తున్నాను. మేము కొత్తగా షాపు పెట్టుకోవాలని అంకుల్‌గారిచే ప్రార్ధన చేయించుకొని వెళ్లి షాపు పెట్టాము. అంకుల్‌గారి ప్రార్ధనల ద్వారా మా యొక్క వ్యాపారం ఎంతో అభివృద్ధి చెందింది. అలా వుండగా మా షాపు ప్రక్కనే నాలుగు షాపులు పెట్టారు. మేము ఎంతో నిరాశ చెంది వెంటనే అంకుల్‌గారికి ఫోన్ చేసి ప్రార్ధన చేయించుకున్నాను. మా షాపు ప్రక్కన నాలుగు షాపులు పెట్టి వొక సంవత్సరం అయినా కూడా మాకు ఎటువంటి నష్టం రాలేదు. అంతేగాక మాకు పోయిన సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ లాభాలే వచ్చాయి. దేవునికే మహిమ కలుగును గాక! మానిమిత్తం, మా వ్యాపారం నిమిత్తం ప్రార్ధించిన శాంతవర్ధన్ అంకుల్ గారికి నా హృదయ పూర్వక వందనాలు.

---శ్రీమతి. కల్పన, ఇంకొల్లు.

## 10. అమెరికాలోని బిడ్డ డిప్రెషన్ మటుమాయైంది



ప్రభువు నందు ప్రియమైన దైవజనులు బిషప్. డా. యం. యస్. శాంతవర్ధన్ అయ్యగారికి పి. ఇమ్మానుయేలు అనేక వందనములతో వ్రాయు దైవసాక్ష్యము. అయ్యా! మా కుమార్తె, అల్లుడుగారు, వారి కుమార్తె మేరి సుస్మితతో కలిసి అమెరికాలో జీవిస్తున్నారు. ఒకరోజు మేరి సుస్మిత తన కారులో కాలేజికి వెలుతుండడా యాక్సిడెంటు జరిగింది. అమెకు స్వల్పంగా గాయాలు కాగా ఆమెను అస్పత్రిలో జాయిన్ చేసి ఆమె తల్లిదండ్రులకు తెలియపర్చారు.

ఆ వార్త విన్న మా కుమార్తె సుజాత డిప్రెషన్‌లోనికి వెళ్లిపోయి బెడ్‌పై పడి ఏడుస్తూ, ఆహారం, మందులు తీసుకోవడం మానివేసింది. మేము ఆమె ఆరోగ్యం కొరకు ఎంతగానో ఆందోళన చెంది, వెంటనే డా॥శాంతవర్ధన్‌గారికి ఫోన్ చేసి పరిస్ధితిని వివరించాము. వారు దయతో వెంటనే స్పందించి అమెరికాకు ఫోన్ చేసి ప్రార్ధన చేశారు. మేము కూడా కొద్ది రోజులు కనిపెట్టి యిక మేము కూడా అమెరికా వెళ్ళి కుమార్తె పరిస్ధితిని స్వయంగా చూడాలని ప్రయత్నిస్తున్నాము. అలా అనుకొంటూవుండగా, యింతలో గొప్ప అద్భుతం జరిగింది. ఒక రోజు మేము lent days ప్రార్ధనకు వెళ్లి మా గృహంలోనికి ప్రవేశించిన వెంటనే మా టెలిఫోన్ మ్రోగింది. ఎవరు మాట్లాడుతున్నారు అని అడిగితే "నేను డాడి సుజాతను అమెరికా నుంచి మాట్లాడుతున్నాను అని నవ్వుతూ మాట్లాడింది. ఇలా దేవుడు చేసిన మహాద్భుతాన్ని గూర్చి మా అనందానికి ఆశ్చర్యానికి అవధులేలేవు. యింతకు ముందు వారానికి ఒక్కసారే మాట్లాడే మా కుమార్తె యిప్పుడు రెండుసార్లు మాతో నవ్వుతూ మాట్లాడుతుంది. మన దేవుడైన శ్రీయేసుక్రీస్తు ప్రభువునకే ఘనతా, మహిమా కలుగును గాక! అడిగిన వెంటనే స్పందించి అమెరికాకు ఫోన్ చేసి ప్రార్ధించిన దైవసేవకులు డా॥శాంతవర్ధన్ గారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియపరచుకుంటున్నాము.

---శ్రీ. పి. ఇమ్మానుయేలుశాంతకుమారి, విశాఖపట్నం.

## వరుడు కావలెను

1. M.A.(Eng)B.Ed. చదివి హైదరాబాదులో లెక్చరర్‌గా పనిచేస్తున్న యువతికి వరుడు కావలెను. (ఎత్తు5. 6, 27సం॥)(GKK-PON).
2. M.Pham. Final yaer చదువుతున్న 5. 2ఎత్తు గల యువతికి వరుడు కావలెను. (VDR-TEN).
3. M.A.(Eng)B.Ed. చదివిన 36 సం॥రాల యువతికి వరుడు కావలెను. (GPK-PON).

## వధువు కావలెను

1. బి. టెక్. చదివి Software Engineer గా హైదరాబాద్ I.B.M. లో పని చేస్తూ నెలకు 40వేలు సంపాదిస్తున్న యువకునికి వధువు కావలెను. (ఎత్తు 6 అడుగులు, 33సం॥), (SPD-ATP).
2. M..B.A చదివి సం॥రానికి 13 లక్షలు సంపాదిస్తున్న యువకునికి వధువు కావలెను. (ఎత్తు5. 6, 31సం॥), (KPK-HYD).
3. M.Sc(Bio-chemistry), M.S.(C.M.B.) చదివి అమెరికాలో వుదోగ్యం చేస్తున్న యువకునికి వధువు కావలెను. (ఎత్తు5. 10, 31సం॥), (KBM-HYD).
4. M.C.A. పూర్తి చేసి Civil Services Exams కి Prepare అవుతున్న రజక కులం నుండి దేవున్ని నమ్ముకొన్న బిడ్డకు వధువు కావలెను. (దేవున్ని నమ్ముకున్న బిడ్డై ఏకులమైనా పర్వాలేదు), (SSR-TEN).
5. MBA చదివి Microsoft Corporation లో పనిచేస్తున్న (5'7) యువకునికి వధువు కావలెను. (JSD-JJD).
6. MA, M.Div చేసి దేవుని సేవలో వున్న యువకునికి రక్షింపబడిన వధువు కావలెను. (JPK-N) (5'7) (31yrs).



# ఆదరణ

**సందేశం**

బిషప్ డా॥ **M.S.శాంతివర్ధన్** గారు

**"ఆసియాలోని వారందరు నన్ను విడిచిపోయారనుసంగతి నీవెరుగుదువు. వారిలో పుగెల్లు హెర్మొగెనే అనువారున్నారు. ప్రభువు ఒనేసిఫోరు ఇంటివారి యందు కనికరము చూపునుగాక. అతడు రోమాకు వచ్చినపుడు నా సంకెళ్ళను గూర్చి సిగ్గుపడక శ్రద్ధగా నన్ను వెదకి కనుగొని, అనేక పర్యాయములు ఆదరించెను. మరియు అతడు ఎఫెసులో ఎంతగా ఉపచారము చేసెనో అది నీవు బాగుగా ఎరుగుదువు. ఆ దినమునందు అతడు ప్రభువు వలన కనికరము పొందునట్లు ప్రభువు అనుగ్రహించునుగాక"! (2తిమోతి 1:15-18).**

## ఆదరించే పరిచర్య

చాలా కాలం క్రితం మా పరిచర్య ద్వారా ప్రభుని సేవ చేస్తున్న ఒక వృద్ధుడైన సంఘకాపరి ఒక గ్రామం నుండి మా యింటికి వచ్చి ఉదయాన్నే కాలకృత్యాలు తీర్చుకోవడానికి బయటికి వెళ్ళి దగ్గరలోనే వున్న జిల్లా కోర్టు ఆవరణలో కాలకృత్యాలు తీర్చుకొంటుండగా పోలీసులు బంధించి కోర్టులో హాజరుపరచారు. సాధారణంగా ఆ రీతిగా తప్పు చేసేవారికి కొంత జరిమానా విధించి వదిలి వేయడం పరిపాటి అని చెప్పినప్పుడు నేను అయనకు కొంతపైకమిచ్చి, ఓదార్చి సాయంత్రం కోర్టు ముగాసేలోగా ఆయన విడుదల చేయబడ్తాడని ఆశించాను. కాని ఆ అమాయక వృద్ధునికి అనుకోని రీతిగా మేజిస్ట్రేట్‌గారు వారం రోజులు జైలు శిక్ష విధించగా అతడు బెంబేలెత్తిపోయి ఏడ్వడం ప్రారంభించాడు. ఏం చేయాలో తెలీక నేను కూడా అతని కొరకు కన్నీరు కార్చి కొంత పైకాన్ని, బైబిల్ గ్రంథాన్ని ఇచ్చి కోర్టు ఆవరణ నుండి జైలుకు సాగనంపాను. మరుసటిరోజు నేను ఆయన్ను దర్శించడానికి జైలుకు వెళ్తుండగా నా భార్య తాను కూడా నాతో జైలుకు వస్తానన్నప్పుడు నేనెంతో సంతోషించాను. మాతోపాటు మాసంఘ సభ్యులైన యింకో సహోదరి, సహోదరుడు కూడా జైలుకు వచ్చారు. మమ్మును చూడగానే అంతవరకు కృంగియున్న ఆ వృద్ధ పాస్టరుగారికి ప్రాణం లేచివచ్చినట్లైంది. మా ఆదరణ పలుకులు వినగానే ఆయన బహుగా ప్రోత్సహించబడి ధైర్యాన్ని పొందాడు. **'దేవుని చిత్తం లేకుండా ఏదీ జరగదు'** ఆ జైల్లో వారం రోజులు దేవుని పరిచర్య జరిగించడానికే దేవుడతనికి జైలు వాసాన్ని అనుమతించాడని చెప్పి మేము అతన్ని వూరడించి ఆదరించినప్పుడు అతడు బహుగా పురికొల్పబడిన వాడై ఆ వారం రోజులు జైల్లో గొప్ప సువార్త సేవ జరిగించాడు. అనేకమంది కొరకు ప్రార్థించాడు. కొన్ని ఆత్మలను రక్షణలోనికి నడిపించాడు. హల్లెలూయా! తత్ఫలితంగా ఆ వారం రోజులు జైలు వార్డెను గారు ఆయనకు తన ఇంటి నుండే భోజనాన్ని పంపిస్తూ వచ్చాడు.

"నేను చెఱసాలలో వున్నప్పుడు మీరు నన్ను చూడవచ్చితిరి" (మత్తయి 25:36) అని యేసుప్రభువు పలికిన మాటను ఆ రోజు నెరవేర్చామని అనుకున్నాం. "మీరు ఆరోజు నన్ను జైలులో దర్శించనట్లైతే నేనేమై పోయివుండేవాడ్నో!" అని ఆ పాస్టరుగారు తరచూ నాతో అన్నప్పుడంతా ఇతరులను ఆదరించే పరిచర్య ప్రాశస్త్యాన్ని గూర్చి నేను లోతుగా ఆలోచిస్తుంటాను.

నేడు లక్షలాది మంది ప్రజలు వివిధ రకాలైన కారణాలను బట్టి సరియైన ఆదరణ లేక కృంగి, కృశించిన స్థితిలో వున్నారు. అట్టివారికి క్రీస్తు యొక్క ఆదరణను అందించి క్రీస్తు ప్రభువనుగ్రహించే రక్షణలోనికి వారిని నడిపించడమే క్రైస్తవుల భాధ్యత.

పైన ఆరంభంలో యివ్వబడిన వాక్యభాగాన్ని మనం చూసినట్లైతే మహాభక్తుడైన పౌలుకూడా ఒకప్పుడు ఆదరణలేని స్థితిలో వున్నట్లు మనకర్థమవుతోంది. ఆసియాలో వున్న వారందరు ఆయనను విడిచిపోయారని పౌలు వ్రాస్తున్నాడు. పైగా రోమా జైలులో ఆయన బంధించబడ్డాడు. మన కష్టసమయాల్లో మన ఆప్తులు మనలను వదలిపోయినప్పుడు మనకు కలిగే బాధ అంతా యింతకాదు. అన్ని బాగున్నప్పుడు అందరూ మనలను వెన్నంటే వుంటారు. కాని మనకేదైనా చిన్న నిందవచ్చినా, మన అంతస్తులు కదలిపోయి మనం అధోస్థితి పాలైనా, మనలను పలకరించే నాధుడుండడు. అయితే మన ప్రభువు మనలను శాశ్వతమైన ప్రేమతో ప్రేమిస్తున్నాడు. ఆయన విడువక మనపట్ల కృపచూపుతాడు (యిర్మియా 31:3). నిన్ను విడువను ఎడబాయనని ఆయన వాగ్దనం చేశాడు. (హెబ్రీ 13:5). నిన్ను మరచి పోజాలనంటున్నాడు మన ప్రభువు. హల్లెలూయా! (యెషయా 44:21). కాని అదృశ్యుడైన దేవుడే కాక కనిపించే మన ప్రియులు కూడా మన కష్టసమయాల్లో మనలను సమాదరించాలని మనం తలపోస్తాం. పౌలు కూడా అలాగే జైల్లో వున్న తనను ఎవరైన చూడ్డానికి వస్తారేమోనని కొండంత

ఆశతో పరితపించి ఎదురుచూస్తున్నాడు. కాని ఆసియాలో వున్న వారందరు ఆయన్ను ఏకాకిగా వదిలివేశారు. ఇటువంటి సమయంలోనే ఒనేసిఫోరు అను భక్తుడు పౌలు నిమిత్తం రోమాలోని ప్రతి జైలు సందర్శించిడం ప్రారంభించాడు. ఆ కాలంలో రోమాలో ఆరు వందల జైల్లు వుండేవట. అయితే అతడు శ్రద్ధగా నన్ను వెదకి కనుగొన్నాడని' పౌలు ఒనేసిఫోరును గూర్చి సాక్ష్యమిస్తున్నాడు అంటే అతడు పౌలు కోసం ప్రతి జైలు వెదికివుంటాడు. అంతేకాదు, పౌలు సంకెళ్లను గూర్చి అతడు సిగ్గుపడలేదు. ఒనేసిఫోరు అనేక పర్యాయాలు పౌలును దర్శించి ఆదరించినట్లుగా కూడా మనం చూస్తున్నాం. కృంగియున్న వారిని అనేకసార్లు మనం పలికే ప్రోత్సాహకరమైన మాటలు వారికి టానిక్కువలె పనిచేసి వారిని బలపరుస్తాయి. ప్రజలందరు తనను ఎందుకు వదలిపోయారో పౌలు భక్తునికి అర్థం కావడం లేదు. ఒకవేళ తన ప్రసంగాలలో తాను పలికిన పలుకులు అతిశయ పూర్వకంగా గోచరించాయా? 'క్రీస్తును పోలి నేను నడుచుకొనుచున్న ప్రకారం నన్ను పోలి నడుచుకొండని' పౌలు ధైర్యంగా పలికాడు. ఒకవేళ అటువంటి మాటలు యితర విశ్వాసులకు అభ్యంతరకరంగా తోచాయా? అందుకేనా వారందరూ తనను ఒంటరిగా కష్ట సమయంలో వదిలేసింది? ఈలాంటి భావాలతో సతమతమవుతున్న పౌలును ఒనేసిఫోరు కనుగొని నా ఆత్మీయ జీవితానికి గొప్ప పునాది వేసిన ఆత్మీయ తండ్రివి నీవే అని అతన్ని ప్రశంసించి వుంటాడు. జైలు నుండి పౌలు వ్రాస్తున్న ఉత్తరాలు వేలాదిమంది విశ్వాసులకు ఏ రీతిగా దీవెనకరంగా వున్నాయో కూడా వివరించి వుంటాడు. అలా పౌలును ప్రోత్సహకరమైన మాటలతో గొప్పగా ఆదరించి వుంటాడు.అంతే కాకుండా పౌలుకు శుశ్రూష చేసి కావలసిన, అవసరమైని కూడా జైల్లో అతనికి తెచ్చి యిచ్చి ఆదరించి వుండవచ్చును. ఒకసారి కాదు రెండు సార్లు మొక్కుబడిగా కాదు, అతడు అనేక సార్లు పౌలును ఆదరించినట్లు పౌలు సాక్ష్యమిస్తున్నాడు.అందుకే ప్రభుని దినాన దేవుడతనికి కృప చూపి ఘనపరచాలని కూడా పౌలు ప్రార్ధన అయి వుండవచ్చును.హల్లెలూయ!

బిడ్డలనందరిని, సర్వాస్తిని కోల్పోయి ఘోరమైన వ్యాధిలో వున్న యోబును ఆదరించడానికి వచ్చిన అతని మిత్రులు అతని స్థితిని చూచి మొదట్లో ఎలుగెత్తి ఏడ్చి కూడా తిరిగి తమ మాటలతో యోబును గాయపరచారు. "నీవేమి తప్పు చేశావో, లేకుంటే నీకెందుకు ఈ దుస్థితి సంభవిస్తుంది" అన్నట్లు మాట్లాడ్డం ప్రారంభించారు. అందుకే యోబు 'మీరు బాధకే కర్తలు కాని ఆదరణకు కర్తలు కారని' వారినుద్దేశించి పలికాడు(యోబు 16:2). నా జ్యేష్ఠ కుమార్తె మరణించినప్పుడు కూడా కొంతమంది ఆ రీతిగానే నన్ను ద్వేషించి, దూషించి పలికారు. హల్లెలూయా!

## ఆదరణ ఏ రీతిగా కలుగుతుంది?

ప్రియపాఠకా! నీ నాలుక ఇతరులను ఆదరించేదిగా వుందా? లేక స్వనీతితో, కత్తిపోటు వంటి మాటలు పలికేదిగా వుందా? **తీర్పు తీర్చకుడి. అప్పుడు మీకును తీర్పు తీర్చబడదు"(లూకా6:37). 'అలసిన వానిని మాటలచేత ఊరడించు జ్ఞానము నాకు కలుగునట్లు శిష్యునికి తగిన నోరు యెహోవా నాకు దయచేసి యున్నాడు"(యెషయా 50:4)** అని ప్రవక్త పలుకుతున్నాడు. **"నీనోట, నామాటలు వుంచి నాచేతి నీడలో నిన్ను కప్పియున్నాను"(యెషయా 51:16)** అని ప్రభువు భక్తునితో సెలవిస్తున్నాడు.

అంతే కాక ఒనేసిపోరు అనేక సార్లు పౌలు భక్తునికి ఎంతో ఉపచారం చేసి ఆదరించినట్లు కూడా మనం చూస్తున్నాం. భాదితులకు మన మాటలే కాక మనం వారితో వుండడం. (Our Presence and Service) వారికి పరిచర్య అనగా సేవ చేయడం ఎంతగానో వారిని ఆదరిస్తుంది. పౌలు వంటి గొప్ప దైవజనుని ఆదరించే కృపను దేవుడు ఒనేసిఫోరు భక్తునికి దయచేశాడు.

మూడవదిగా నిర్భాగ్యులైన వారికి లేక దైవసేవలో వున్న వారికి మనమిచ్చే ఈవులను బట్టి కూడా వారు బహుగా ఆదరించబడ్తారు. ఈ సందర్భంగా పౌలు భక్తుడు ఫిలిప్పి4:18-19 వచనాలలో ఏమి చెప్తున్నాడో చదివి చూడండి.

నేను కూడా సువార్త పరిచర్యను బట్టి ఒకానొక అరేబియన్ గల్ఫ్దేశంలో బంధించబడి ఇరుకైన చెఱసాల గదిలో వుంచబడినప్పుడు విపరీతమైన చలితో కొయ్యబారిపోయే స్థితిలో వున్నపుడు మొదట్లో ఎవరూ నన్ను వచ్చి చూడడానికి తెగించలేదు. ఆ సమయంలో ఫ్రెడరిక్ అనే సహోదరుడు తెగించి జైలు వద్దకు వచ్చి నాకు ఒక స్వెట్టరును గార్డుల ద్వారా లోనికి పంపించాడు. దానిని బట్టి నేనెంతో ఆదరించబడి ఆ సహోదరుని ప్రేమను తలపోసుకొని దేవుని స్తుతించాను.

ప్రియపాఠకులారా! ఇతరులను ఆదరించే పరిచర్య మీ జీవితంలో వుందా? ఇతరులను ఎలాగు ఆదరించగలరో మీరే ప్రార్థనా పూర్వకంగా ఆలోచించండి.

నాల్గవదిగా ఒకరి విశ్వాసము వలన ఒకరు ఆదరణ పొందుతారని(రోమా1:11) వాక్యంలో వ్రాయబడింది. ఒక

నెల క్రితం నేనొక పట్టణంలో వొక క్రైస్తవ పరిచారకుని దర్శించాను. అతని యవ్వనస్థులైన ఇద్దరు కుమారులను(అతడింకెక్కడో గ్రామంలో భార్యా సమేతంగా సేవలో వున్నప్పుడు) విరోధులెవరో కాఫీలో విషం కలిపి యిచ్చి వొకేసారి హత్యచేశారు. అలివికాని బాధతో తల్లడిల్లిపోతున్న ఆ తలిదండ్రులను నేను దర్శించి(అతని చనిపోయిన కుమారులలో వివాహితుడైన పెద్దవానికి నేనే బాప్తిస్మమిచ్చాను). వారు విశ్వాసులు కాబట్టి వారు ప్రభునితో పరములో వుంటారని నమ్ముతున్నాని చెప్పి వారి విశ్వాసాన్ని కూడా ప్రజ్వలింపచేసి దేవుని వాక్యం ఎత్తి చూపినపుడు వారెంతో ఆదరించబడ్డారు.

అయిదవదిగా దేవుని వాక్యం మనలనెంతో ఆదరిస్తుంది. అందుకే కీర్తనకారుడు **"నీ వాక్యము నన్ను బ్రతికించియున్నది. నా బాధలో యిదే నాకు నెమ్మది కలిగించుచున్నది"(కీర్తన119:50)** అని సాక్ష్యమిస్తున్నాడు. నేను ముమ్మారు వ్యాధిగ్రస్తున్నై మరణపడక మీద వున్నప్పుడు దేవుని వాక్యమే నన్ను బలపరచి, ఆదరించి బ్రతికించింది. **ఆయన పొందిన దెబ్బల చేత మనకు స్వస్థత కలుగుచున్నది. (యెషయా53:5). మరణము తప్పించుట యెహోవా వశము(కీర్తన68:20). నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే(నిర్గమ15:26). నేను చావను సజీవుడనై యెహోవా క్రియలు వివరించెదను(కీర్తన118:17)** అన్న లేఖన భాగాలు, పాత నిబంధనలోని హిజ్కియా ఉదంతం (II రాజులు 20:1-5). నన్నెంతగానో బలపరచి నాలోని భయభీతులను తోలివేసి, ధైర్యమిచ్చి, ఆదరించి స్వస్థపరచాయి.

ఆరవదిగా ప్రార్థన అనేది మనలను బహుగా ఆదరిస్తుంది. సుమెయేసు ఇశ్రాయేలు యొక్క ఆదరణ కొరకు కనిపెట్టి ప్రార్థించే ప్రార్థనాపరుడు. పేతురు చెరసాలలో మరణానికి సిద్ధపడుతున్న సమయంలో విశ్వాసులు జాన్‌మార్కు ఇంటిలో అత్యాసక్తితో ప్రార్థిస్తుండగా దేవుడు వారి ప్రార్థన ఆలకించి అద్భుతం జరిగించినప్పుడు పేతురు చెరలో నుండి విడిపించబడి సంఘములోనికి నడిపించబడగా అందరు ఆశ్చర్యచకితులై ఆదరణ పొందారు. పౌలు, సీలలు కూడా చెరసాల నుండి దేవుని అద్భుత జోక్యం ద్వారా (Super natural Intervention God) విడిపించబడి లూదియ ఇంటికి వెళ్లి తమను ప్రేమించిన బిడ్డలను ఆదరించి వెళ్లారు (అపొ.కార్య. 16:40).

# పరిశుద్ధాత్ముడే ఆదరణ కర్త

**నేను నేనే మిమ్మును ఓదార్చువాడను(యెషయా51:12). యెహోవా సీయోనును ఆదరించుచున్నాడు(యెషయా51:3)** అని వాక్యంలో వ్రాయబడింది. **ఒకని తల్లి వానిని ఆదరించునట్లు నేను మిమ్మును ఆదరించెదను. యెరూషలేములోనే మీరు ఆదరించబడుదురు(యెషయా66:13)** అని ప్రభువు మనకు వాగ్దానం చేస్తున్నాడు. క్రింద పడి మోకాలికి గాయం చేసుకొని ఏడుస్తూ తల్లి దగ్గరకు కుంటుకొంటూ వచ్చిన బిడ్డను తల్లి ఏ రీతిగా ఆదరిస్తుందో మీరు ఎపుడైనా చూశారా? అసలు ఆ తల్లి వొడిలోనే బిడ్డకు ఎంతో ఆదరణ దొరుకుతుంది. ఆ రీతిగానే మన పరలోక తండ్రి మనలను ఆదరిస్తాడు. ఏ కారణం చేతనైనా గాని ఈ సమయంలో నీవు ఆదరణలేని స్థితిలో వున్నావా? ఇప్పుడే నిన్ను ఆదరించే ప్రభుని దగ్గరకు రా! ప్రభుని ఆదరణ ఎటువంటిదో రుచిచూడు. ఆయన ఆదరణ కృపా సహితమైంది. కృప అంటే ఒక సంగతి నాకు గుర్తుకొస్తోంది.

ఒక హాస్టల్లో వంటవాని భార్య, భర్తతో పాటు పాచి పని చేస్తూ బ్రతికేది. భర్త చనిపోయిన తర్వాత జీతం చాలక అనేకమంది బిడ్డలను పోషించడనికి వ్యభిచారానికి కూడా పాల్పడింది. ఆ క్రైస్తవ హాస్టల్లో అందరూ ఆమెపై చర్య తీసుకోవాలని, ఆమెను హాస్టల్ నుండి తరిమేయాలని పట్టుపట్టినప్పుడు హాస్టల్ యజమానుడు ఒకరోజు తన నిర్ణయాన్ని ప్రకటిస్తూ, ఒకప్పుడు ఆమె భర్తకిస్తుండిన జీతం కూడా ఆమె జీతంతో కలిపి ఆమెకివ్వాలని, ఆమె పిల్లలందరికి హాస్టల్లోనే ఉచిత భోజన వసతి కల్పించాలని అలా ఆమె పాపం చేయనక్కరలేని పరిస్థితిని కల్పించి ఆమెను, ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలనే తన నిర్ణయాన్ని ప్రకటించాడు. కృప అంటే అదే! మన యేసుప్రభువు కృపామయుడు. ఆయన నిర్భాగ్యులను చూసినప్పుడు కనికరం చేత కదిలింపబడి వారి జీవితాల్లో అద్భుతాలు జరిపించి ఆదరించేవాడు. ఎక్కడ పాపం విస్తరించిందో అక్కడ కృప కూడా బహుగా విస్తరించింది(రోమా5:21). మన ప్రభువు కానా విందులో వారి కొరత తీర్చి ఆదరించాడు. బెతెస్థ కోనేటి వద్ద 38 సంవత్సరాలు మంచం పట్టి వుండిన రోగిని స్వస్థపరచి లేపి వానిని ఆదరించాడు. సమాజ మందిరపు అధికారి బిడ్డ చనిపోయినపుడు ఆ బిడ్డను సజీవురాలిగా చేసి ఆమె తల్లిదండ్రులను ప్రభువు ఆదరించాడు. వ్యభిచారమందు పట్టుబడిన స్త్రీని క్షమించి మరణము నుండి, శత్రువుల నుండి కాపాడి ఆమెను ఆదరించాడు. అటువంటి క్రీస్తు ప్రభువు నేడు కూడా నిన్ను ఆదరించడానికి నీ మధ్య ఆత్మ స్వరూపిగా, సజీవునిగా వున్నాడు. ఒకసారి ఆత్మనేత్రాలు తెరచిచూడు. ఒకసారి నేను ఆత్మచేత నడిపించబడి **'నీ ప్రేమ జల్లులే కురిసే నా హృదయంలో' అనే పాట వ్రాశాను. (ఆశ్చర్యకరుడైన యేసు కేసెట్)** ఆ పాటలో 'కృంగి, కుళ్లి కృశించిన పాపిని వెంటాడే గాయపడిన హస్తములె, తల ఆన్చి భోరుమని విలపించాను. నీ ప్రేమ ఎద చూపితివె నా కొరకై' అని ఆ పాటలో వ్రాశాను. ప్రభుని గుండెలపై వ్రాలిపోయి నీ హృదయంలోని బాధనంతా ఆ రీతిగా ఇప్పుడే తొలగించుకో. నీ ఆత్మ నేత్రాలు తెరువబడి నిన్ను చేర బిలుస్తున్న ప్రభుని గాయపడిన హస్తాలు తప్పకుండా యిప్పుడే నీకు కనిపించాలని దేవుని ప్రార్థిస్తున్నాను.

# ఆదరింపబడిన వారు యితురులను ఆదరించాలి

నిరంతరం మనలో వుండి మనలను ఆదరించు ఆదరణ కర్త పరిశుద్ధాత్మ దేవుడే(యోహాను14:16). 1980లో నా ఏడేండ్ల జ్యేష్ఠ కుమార్తె హన్నా ప్రశాంతి మరణించినప్పుడు నా హృదయం ద్రయ్యలయింది. నేను ఘోరుమని విలపిస్తున్నప్పుడు పరిశుద్ధాత్మ దేవుడే నన్ను ప్రత్యేకంగా మరొకసారి ఆ సమయంలో అభిషేకించి, ఆదరించి ఓదార్చాడు.

గనుకనే వెంటనే నేను లేచి వెళ్లి ఆ సమయంలో నా కుమార్తె శవం దగ్గర నిలబడి దేవుని స్తుతించడం ప్రారంభించాను. కొందరు నాకు మతి చలించిందన్నారు. అయితే యోబువలె దేవుని స్తుతించి, ఆరాధించడానికి అప్పుడు నన్ను ఆదరణ కర్తయైన దేవుడే నన్ను ప్రత్యేకంగా ఆదరించాడు.

చాలా కాలం తర్వాత నాకు ఒక ఉత్తరం వచ్చింది. ఆ ఉత్తరంలో దేవుడు బహుక్రూరుడంటూ ఒక సహోదరి దేవుని నిందిస్తూ నాకు వ్రాసింది. ఆమె ఎనిమిది సంవత్సరాల కుమారుడు ప్రమాదవశాత్తు లారీ క్రిందపడి తల చితికిపోయి మరణించడం కళ్లారా చూసిన ఆ తల్లి ఆక్రోశంలో ఆ రీతిగా వ్రాసింది. కాని నేను, నా భార్య ఆమెను దర్శించి ఓదార్చి ఆదరణ మాటలు పలికి ప్రార్థించినప్పుడు ఆమె పశ్చాత్తాపపడి తిరిగి దేవుని హత్తుకొంది. దేవునికి స్తోత్రం! హల్లెలూయా.

నాకుమార్తె మరణం తర్వాత, నేను వొక పాట వ్రాశాను. అది **'ఆదరణ'** అనే కేసెట్లో రికార్డు చేయబడింది. **'నా ప్రాణమా! నాలో నీవు ఎందుకు కృంగియున్నావు. యెహోవా యందే యింకనూ నిరీక్షణ యుంచుము నీవు,** అనే పాట అది. ఆపాట కేసెట్లో రికార్డు చేసి స్టూడియో నుండి ఇంటికి తెచ్చి మొట్టమొదటిగా ఆ పాటను వినడం ప్రారంభించాను. ఆ సమయంలో నేనెరుగని వొక కుటుంబం ఇంట్లోనికి వస్తే నేను వారిని కూర్చోమని సైగ చేసి ఆ పాట వినటం కొనసాగించి ఆ పాటంతా పూర్తి కాగానే టేప్‌రికార్డర్ ఆపుచేసి వారితో మాట్లాడటానికి సిద్ధపడగా వారు లేచి 'ఇక వెళ్లొస్తామండి' అని పలికారు. నేను విస్మయమొందాను. వారెవరో నేను పరిచయం చేసుకోలేదు. వారెందుకొచ్చారో నాకు వారు చెప్పలేదు. అంతలోనే వెళ్తామంటున్నారు. బహుశా వారు వచ్చిన వెంటనే టేప్ రికార్డర్ ఆఫ్ చేసి వారితో మాట్లాడలేదని వారు కినుక వహించారేమో అనుకున్నాను. కానీ వారేమన్నారంటే "అయ్యా యుక్త వయసులోని మా ఏకైక కుమార్తె నిన్న మరణించింది. ఈ రోజు మా గ్రామంలో ఆ బిడ్డను పాతిపెట్టి యిప్పుడే మా ఇంటికి తిరిగొచ్చాం. కానీ మా బిడ్డ ఆడుతూ, పాడుతూ తిరిగిన ఆ ఇంటికి మాకు వెళ్ల బుద్ధికాలేదు. కాబట్టి మీ వద్దకు వచ్చి ఆదరణ కొరకు మీతో ప్రార్థన చేయించుకొని వెళ్దామని వచ్చాం. కానీ మేమొచ్చినప్పుడు మీరు పాట వింటున్నారు. మేము కూడా కూర్చొని ఆ పాట వింటుండగా, ఆ పాటే మమ్ములను ఆదరించింది కాబట్టి యిప్పుడిక మేం వెళ్తున్నాం" అని పలికారు. వారి కుమార్తె ఉరిపెట్టుకొని మరణించినట్లు నాకు పరిశుద్ధాత్మ ఆ క్షణమే బయల్పరచగా నేనా విషయం వారికి చెప్పినప్పుడు వారు చాలా విభ్రాంతినొందారు, తర్వాత ప్రార్థన చేసి వారినదరించి పంపాను.

దేవునికి స్తోత్రం! మన శ్రమానుభవం యితరులకు ఆదరణ కలిగించేదిగా కూడా దేవుడు చేయగలడు. కాబట్టి దేవుని వలన ఆదరింపబడిన మనం, యితరులను ఆదరించడానికిగాను ఆదరణ కర్తయైన పరిశుద్ధాత్మ అభిషేకాన్ని మెండుగా పొందెదముగాక **"కాబట్టి వదలిన చేతులను ... సడలిన మోకాళ్లను బలపరచుడి" (హెబ్రీ 12:12).**

కొంతకాలం క్రితం ఒక స్త్రీ మా దగ్గరకు వచ్చింది. ఆమె చేసిన ఒక తప్పును బట్టి ఆమె భర్త ఆమెను ఇంటి నుండి శాశ్వితంగా గెంటివేశాడు. మా దగ్గరకొచ్చినప్పుడు ఆమె నాదరించి క్రీస్తు సువార్త నందించగా ఆ అన్యురాలు యేసుక్రీస్తు నంగీకరించగా నేనామెకు బాప్తిస్మమిచ్చాను. నిజానికామె ఆత్మహత్యకు ప్రయత్నించి విఫలురాలై మా వద్దకు వచ్చి కొంతకాలముంది. మనుష్యులేమనుకుంటారో అని కూడా ఆలోచించక మేమామెను క్రీస్తు ప్రేమను బట్టి సమాధరించాం. **"మనుష్యులు పెట్టు నిందకు భయపడకుడి. వారి దూషణ మాటలకు దిగులుపడకుడి" (యెషయా 51:7).**

కొంత కాలానికామె ప్రార్థన చేయించుకొని ఎటో వెళ్లిపోయింది. 2 సంవత్సరాల తర్వాత ఆమె క్రీస్తునంగీకరించిన అనేకమంది బాలబాలికల వెంటబెట్టుకొని నా వద్ద కొచ్చింది. దేవుని నడుపుదల మేరకు తానెరుగని వొక గ్రామానికి వెళ్లి రాత్రింబగళ్లు ప్రార్థనతో ఒక చిన్న చోటు చూసుకొని అక్కడ పిల్లల నాకర్షించి వారికి వాక్యాన్ని పాటలను భోదించి విద్యాబుద్ధులు కూడా చెప్పింది. తద్వారా ఆ గ్రామమంతటి అభిమానాన్ని చూరగొని క్రీస్తునొద్దకు వారిని నడిపించింది. "క్రీస్తు కృపను బట్టి మీరే గనుక నన్నానాడు ఆదరించకపోతే నేనేమైపోయేదాన్నో" అంటుందామె అనేకసార్లు. మన గృహాలు, హృదయాలు క్రీస్తు యొక్క ఆశ్రయ గృహాలుగా, దావీదు ఏర్పరచిన అదుల్లాము గుహలవలె వేవేల మందికి దీవెనకరంగా క్రీస్తు ప్రభునికి మహిమకరంగా విలసిల్లునుగాక, ఆమెన్(1సమూయేలు22:1-2).

---



# బైబిల్ టీచర్

రచన:
బిషప్.శాంతవర్ధన్‌గారు

## దేవుని వాక్యము-పోలికలు

1. **విత్తనము**(మార్కు4:14),
2. **అద్దము**(కొరింధి13:12,యాకోబు1:22-23)కనపరచును,
3. **రెండంచులు వాడిగల ఖడ్గము**(హెబ్రీ4:12,ఎఫె6:17)చీల్చును,
4. **నీరు** వాక్యమను ఉదకస్నానము(కీర్తన119:9,ఎఫె5:27)కడుగును,
5. **అగ్ని** కాల్చును,కరిగించును(యిర్మీయా23:29), కాల్చివేయును,
6. **సుత్తె** (యిర్మీయా23:29)పగులగొట్టును, రూపుదిద్దును,
7. **ఆహారము** (1పేతురు2:2)పాలు యిర్మీయా15:16) బలపరచును,
8. **తేనెకంటే తీపి**(కీర్తన119:103,19:10); **జుంటితేనె ధారలంత మధురం-** బలము; బంగారు కంటే విలువైనవి.(కీర్తన63:5),
9. **క్రొవ్విన మెదడువంటి రుచిగలది**(కీర్తన63:5),
10. **పాదములకు దీపము;** త్రోవకు వెలుగు (కీర్తన119:105); దారిచూపును(కీర్తన119:129),
11. **వాక్యమే దేవుడైయ్యుండెను**(యోహాను1:1,14)

## స్థానిక,జాతీయ, అంతర్జాతీయ వార్తలు

1. కడప, పులివెందుల M.P. మరియు M.L.A.ఉప ఎన్నికల్లో శ్రీ.జగన్మోహన్ రెడ్డిగారు, వారి తల్లి శ్రీమతి.విజయలక్ష్మిగారు భారీ మెజారిటీతో విజయాన్ని సాధించి ఎన్నికయ్యారు.
2. అమెరికా ప్రత్యేక కమెండో సేనలు సాకిస్థాన్‌లో దాగి వున్న టెర్రరిస్ట్ బిన్‌లాడెన్‌పై దాడి చేసి చంపివేసి అతన్ని జలసమాధి చేశాయ్.
3. ఎన్నికల్లో తమిళనాడులోని D.M.K. కాంగ్రెస్ దారుణంగా ఓడిపోయి AIADMK పార్టీ జయలలిత గారి ఆధ్వర్యంలో ఘనవిజయాన్ని సాధించారు. వెస్ట్ బెంగాల్లో అనేక దశాబ్దాలుగా వున్న కమ్యూనిస్ట్ పార్టీ ప్రభుత్వాన్ని తృణమూల్ కాంగ్రెస్ అధినేత మమతా బెనర్జీగారి ఆధ్వర్యంలో మట్టి కరిపించారు.
4. A.P.రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.కిరణ్‌కుమార్ రెడ్డిగారు వికలాంగుల సంక్షేమానికి అనేక చర్యలు చేపట్టారు.

# దైవిక మహిమశాల - ఆధ్యాత్మిక కేంద్రం

## ABODE OF GOD'S GLORY

**"యెహోవా నీ నివాస మందిరమును నీ తేజోమహిమ నిలుచు స్థలమును-నేను ప్రేమించుచున్నాను"-కీర్తన26:8.**

సర్వశక్తి గల దేవుడు తాను ఎంపికచేసుకున్నఎన్నిక లేని పాత్ర **దైవజనులు డా.M.S.శాంతవర్ధన్ గారికి** 2011 సంవత్సరం నిమిత్తం దర్శనమిచ్చి బయల్పరచిన మహిమశాల ఏర్పాటు నిమిత్తం ప్రార్థించండి.సహాయపడండి.అపారమైన దైవాశీస్సులు పొందుకోండి!

**స్థలం:** విజయవాడ, గుంటూర్ నగరముల మధ్య గల నంబూర్‌లో దాదాపు 2 ఎకరాల స్థలములో బహిరంగ సభాస్థలి **(openair meeting place)**

**మూల్యం: ప్రాజెక్ట్ మొత్తం విలువ 4 కోట్ల రూపాయలు.**

**అందులో మీరు కూడా వొకరు కావచ్చు.**

కనీసం పదివేల రూపాయల కానుక సమర్పించే వారి పేర్లు ఈ కేంద్రంలోలిఖితమవుతాయ్. భవిష్యత్తులో ఈ కేంద్రాన్ని దర్శించే అశేష ప్రజానీకం ఆధ్యాత్మీక కేంద్ర స్థాపకుల కుటుంబాల నిమిత్తం వారి బిడ్డలు, బిడ్డల బిడ్డల నిమిత్తం ప్రార్థించేలా ఆ పేర్లక్కడ వుంటాయ్. ఈ కేంద్రానికి ఎంతైనా కానుక పంపవచ్చును. పరిమితిలేదు.

మీ చెక్కులను,డ్రాఫ్టులను కేవలం **GOOD NEWS MESSENGERS** పేరు మీద తీసి రిజిస్టర్డ్ పోస్టులో క్రింది అడ్రస్‌కు పంపండి.

**Dr.M.S.Santhavardhan,**
**Director, Good News Messengers,**
**EL-SHADDAI Church, D.No.27-7-5**
**Kannavarithotha 4th Line,**
**Guntur-522004.**

**వివరాలకు ఫోన్లు:** 09848113886,

**Online**లో మీ కానుకలు పంపేవారు తప్పని సరిగా ఆ సంగతి మాకు తెలియచేయండి. **Account Holder: GOOD NEWS MESSENGERS**
**Online NO.:** 117801000003663, **Bank: Indian overses Bank(IOB)**
**Branch: Chandramouli Nagar,Guntur.**

# శుభ సందేశ పరిచర్య వార్తలు

## విస్తారమైన సభల పరిచర్య కేవలం వొకటి రెండు పంక్తులలో వివరణ

### పొలకంపాడులో పరిచర్య

దైవజనులు శాంతవర్ధన్‌గారు అన్యుల కోర్కె మేరకు శ్రీమతి.లలితా, శ్రీ.రమణా చౌధురి గారి గృహ ప్రాంగణంలో, (పొలకంపాడులో) మహిమాన్విత సభను నిర్వహించారు. తదనంతరం విందు జరిగింది.

### మల్లెపాడులో మహాసభ

దైవజనులు శాంతవర్ధన్‌గారు మల్లెపాడు తెలుగు బాప్టిస్ట్ సంఘం ఏర్పాటు చేసిన ఉజ్జీవ సభలలో తమ బృందంతో సహా పాల్గొని పరిచర్యను జరిగించారు. శ్రీ.మధుగారు, పాస్టర్.పినపాటి.గంగారాంగారు శాంతవర్ధన్ గారికి, వారి బృందానికి విందు ఏర్పాట్లు చేశారు.

### విజయవాడ మహిమాన్విత సభ

దైవజనులు శాంతవర్ధన్‌గారు మే నెల 3వ శనివారం సాయంత్రం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో మహిమాన్విత సభ నిర్వహించారు. డా.జేకిగారి ఆధ్వర్యంలో శ్రీ.వెస్లీ, శ్రీమతి.హరిబాబుగారు సంగీత విభావరి జరిగించారు. తదుపరి తేనీటి విందు జరిగింది.

### శాంతవర్ధన్‌గారి జన్మదిన ఆరాధన

దైవజనులు శాంతవర్ధన్‌గారి జన్మదిన ఆరాధన గుంటూరు కన్నావారి తోట 4వలైన్లోని ఎల్షద్దాయ్ చర్చిలో మే22వ తేదీ ప్రార్ధనా పూర్వకంగా జరిగింది. వారికి జన్మదిన శుభాకాంక్షలను దేశ, విదేశాల నుండి పంపిన వారందరికి దైవజనులు పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

### ప్రముఖ టి.వి.స్పీకర్ల సందర్శన

'నేర్పుమయ నజరేయ' టి.వి. స్పీకర్‌గారు, ప్రఖ్యాత దైవసేవకులు బిషప్.K.R.సింగ్‌గారు(వైజాగ్) శాంతవర్ధన్‌గారిని వారి గృహంలో దర్శించి శుభాకాంక్షలనందజేశారు.

ప్రఖ్యాత పట్టా మినిస్ట్రీస్ అధినేత, టి.వి. స్పీకర్ శ్రీ.సామ్యేల్ రాజ్ కుమార్ పట్టాగారు(హైదరాబాద్) సతీ సమేతంగా దైవజనులు శాంతవర్ధన్ గారిని వారి గృహంలో దర్శించి శుభాకాంక్షలందజేశారు.

### తాడికొండ అడ్డరోడ్డులో సభలు

తాడికొండ అడ్డరోడ్డులో పాస్టర్.స్టాన్లీగారు ఏర్పాటు చేసిన సువార్త ఉజ్జీవ మహాసభలలో దైవజనులు శాంతవర్ధన్‌గారు తమ బృందంతో సహా 2 రోజులు పాల్గొని దైవసందేశమిచ్చి పరిచర్యను జరిగించారు. డా.జేకిగారి ఆధ్వర్యంలో శ్రీమతి.వినోలియా హరిబాబు, శ్రీమతి.శిరీష ప్రభృతులు సుమధుర క్రైస్తవ గీతాలను ఆలపించారు.

### తక్కెళ్లపాడు మహాసభలు

గుంటూరు జిల్లా తక్కెళ్లపాడులో పాస్టర్.పిల్లి.మాణిక్యరావుగారు ఏర్పాటు చేసిన మహా సభలలో దైవజనులు శాంతవర్ధన్‌గారు తమ బృందంతో సహా 2 రోజులు పాల్గొని పరిచర్యను జరిగించారు. డా.జేకిగారి ఆధ్వర్యంలో సంగీత విభావరి జరిగింది.

### ఎల్షద్దాయ్ యువతాసభ

ఎల్షద్దాయ్ చర్చి యువత పాస్టర్.రాజేష్, శ్రీ.జాన్సన్, శ్రీమతి.పవిత్ర గారి ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ఎల్షద్దాయ్ చర్చిలో యువతా సభలు జరుపుతున్నారు. ఈ మాసం సభలకు ఆస్ట్రియా దేశం నుండి విచ్చేసిన శ్రీమతి.గెరార్డ్ మిషనరీ దంపతులు దైవసందేశ మందించారు.

### మే నెల సంపూర్ణ రాత్రి ప్రార్ధనారాధన

గుంటూర్ ఎల్షద్దాయ్ చర్చిలో మే రెండవ శనివారం రాత్రంతా జరిగింది. రాష్ట్రం నలుమూలల నుండీ వచ్చిన ప్రజలతో దేవాలయం క్రిక్కిరిసి పోయింది. శాంతవర్ధన్‌గారు ఫోన్‌లో ప్రార్ధించినప్పుడు, వ్యక్తిగతంగా ప్రార్ధించినప్పుడు ఎల్షద్దాయ్ చర్చిలో ప్రార్ధనా నూనె(అభిషేక తైలాన్ని) తీసుకొని వెళ్లి వాడినప్పుడు, మనుష్యులకు, వారి పొలాలకు యేసయ్య చేసిన

అద్భుతాలను, సూచక క్రియలను గూర్చి సాక్ష్యమిచ్చి అనేకులు ప్రజలను దాగ్భ్రాంతికి గురి చేశారు. ఇందును బట్టి ప్రజలందరూ దేవుని మహిమ పరచారు. తలపెట్టిన ఆధ్యాత్మిక కేంద్రం **'మహిమశాల'** నిర్మాణం నిమిత్తం నిధులు సమకూడునట్లు ప్రజలందరూ ప్రార్థించి ఆత్మ నడుపుదల మేరకు ధారాళంగా కానుకలివ్వ మనవి.

## పిప్పరలో మహాసభలు

S.C.రైల్వే అత్యున్నతాధికారుల్లో వొకడైన శ్రీ. P.రత్నరాజుగారు వారి స్వస్థలం పశ్చిమగోదావరి జిల్లా పిప్పర్రులో ఏర్పాటు చేసిన మహాసభలలో దైవజనులుDr.M.S.శాంతవర్ధన్గారు తమ బృందంతో సహా పాల్గొని దైవసందేశాలిచ్చారు. దా. జేకిగారి సంగీత సారథ్యంలో శ్రీమతి. వినోలియా హరిబాబు తదితరులు సంగీత విభావరి జరిగింది. ఎంతో గొప్ప వైభవంగా ఏర్పాటు చేసిన స్టేజిపై నుండి దైవజనులు ప్రార్థిస్తుండగా అనేక మంది స్వస్థతను, దేవుని ప్రభావాన్ని రుచి చూశారు. ఈ మహాసభలకు అత్యద్భుతమైన ఏర్పాట్లు చేయబడ్డాయ్. చుట్టు ప్రక్కల గ్రామాల నుండి సైతం అనేకులు వచ్చి దైవాశీస్సులు పొందారు. సభ తెల్లవారు ఝామున 1 గంట వరకు జరిగినా ప్రజలలో వొక్కరు కూడా లేచి వెళ్లకుండా ఆద్యంతం అత్యాసక్తితో దేవుని వాక్యాన్ని విన్నారు.

పిప్పర్రు తాడేపల్లికి అతి సమీపంలో వున్న గ్రామం. మార్గమధ్యమున కారులో ప్రయాణిస్తూ శాంతవర్ధన్గారు వస్తుండగా ఈదురు గాలులతో కూడిన బలమైన వర్షం ప్రారంభమైంది.

తాడేపల్లిలోని పరిస్థితిని శ్రీమతి. క్రిష్టకాంతి ఫోన్లో దైవజనులు శాంతవర్ధన్గారికి వివరిస్తూ పట్టణమంతా మోపైన వర్షంతో, ఈదురు గాలులతో, నానాభీభత్సంగా వుందని, కరెంటు లేదని, సభలు ఈ పరిస్థితుల్లో జరుగుతాయా అనే సంశయాన్ని వెలిబుచ్చగా శాంతవర్ధన్గారు గాలి తుఫానును గద్దించి ఆరునూరైనా ఈ రోజు ప్రభుని కృపను బట్టి తప్పక సభ జరిపి తీర్తానని పలికి వారిని ఆశ్చర్యచకితులుగా చేశారు.

పిప్పర్రులో సభా ప్రాంగణంలో తప్ప చుట్టు ప్రక్కలా వర్షం కురవడమే దేవుడు చేసిన మొదటి గొప్ప అద్భుతం. శాంతవర్ధన్ గారి ద్వారా అనేకులు తామెంతగానో ఆశీర్వదింపబడ్డామని సాక్ష్యమిచ్చారు. ఆ రాత్రికి రాత్రే శాంతవర్ధన్ గారి బృందమంతా బయల్దేరి తిరిగి తెల్లవారు ఝామున గుంటూర్ నగరానికి చేరుకున్నారు. ఇలా నిర్విరామంగా ప్రయాణించి పరిచర్య చేసే శక్తిని ప్రభువు దైవజనులు శాంతవర్ధన్గారికిచ్చినందున దేవునికే మహిమ కలుగును గాక!

---ఈశ్వర్,మావిలేఖరి.

## కొత్తపాలెం ఎల్షద్దాయ్ చర్చిలో సభ

కొత్తపాలెంలోని ఎల్షద్దాయ్ చర్చి వర్షాలకు దెబ్బతిని వుండగా నీటిబోరింగ్ కూడా దెబ్బతిని శిధిలావస్థలో వుండగా దైవజనులు శాంతవర్ధన్గారు తమ కనిష్ఠ కుమారుడు శ్రీ. సామ్యేల్ సునీత్వర్ధన్గారి ఆధ్వర్యంలో వొక బృందాన్ని కొత్తపాలెం ఎల్షద్దాయ్ చర్చి వద్దకు పంపి అన్ని రెపేర్లను చేయించి మందిరానికి కొత్త పైకప్పు వేయించి కొత్త బోర్డులను వ్రాయించి, బోరింగ్కు మోటరు బిగించి దాదాపు Good News Messengers ద్వారా లక్ష రుపాయలు వ్యయం చేసి అక్కడ పని చేసే పాస్టర్గారి కుటుంబానికి కూడా అనేక సౌఖర్యాలు సమకుర్చారు. అక్కడుండే పాస్టర్గారికి ఉచిత బస,వసతి, నీటి వసతితో పాటు ప్రతి మాసం 2వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కూడా అందజేస్తుండగా, తనకు యింకొక కుమారుడు శాంతవర్ధన్గారి ప్రార్థనల ద్వారా జన్మించినందున తనకు ఆర్థిక సహాయాన్ని పెంచమని కోరగా Good News Messengers కోశాధికారిణిగారు బిషప్. శాంతవర్ధన్గారి ఆదేశం మేరకు 500/-రూ.లు పెంచడం జరిగింది.

ఈ సందర్భంగా కొత్తపాలెంలో జరిగిన పునరంకిత సభలో దైవజనులు శాంతవర్ధన్గారు, వారి సతీమణి శ్రీమతి. నిర్మలాశాంతవర్ధన్గారితో Software Engineer అయిన వారి కనిష్ఠకుమారుడు శ్రీ. సామ్యేల్ సునీత్ వర్ధన్గారితో కూడా కలుసుకొని వారి బృందమంతటితో కూడా ఆరాధనలో పాల్గొన్నారు. బిషప్గారు దైవసందేశమందించగా, వారి సతీమణి సంఘానికి హెచ్చరికలను చేసి ప్రార్థించారు. సామ్యేల్ సునీత్ వర్ధన్గారు శుభాకాంక్షలనందించారు.

కొత్తపాలెం ఎల్షద్దాయ్ సంఘం శాంతవర్ధన్గారిని, వారి సతీమణిని, వారి కుమారుని ఘనంగా సన్మానించింది. అనేక మంది అన్యులు గుంటూరు ఆల్నైట్ ప్రేయర్కు వచ్చి శాంతవర్ధన్ గారి ద్వారా ప్రార్థనలు చేయించుకోవడం ద్వారా ఎలా మేలు పొందారో, మరణాపాయాలు తప్పిపోయాయో సాక్ష్యమిచ్చి ప్రభుని ఘనపరచారు. తదుపరి ప్రేమ విందు జరిగింది.

---- నీలిమా ఛౌధురి, మావిలేఖరి.

## WEDDING BELLS - CONGRATULATIONS

1. Suman with Adit Samson at Anantapur.

## ప్రభువు నందు మృతులు

**1.శ్రీ.యం.విక్టర్‌జయశీలన్,న్యూఢిల్లీ  2.శ్రీ.జి.పాల్,కలసపాడు,  3.శ్రీమతి.హేమాశ్యాం,వైజాగ్,  4.కుమారి.ప్రీతి,అస్సాం.**
ఈ కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం.పాఠకులు ఈ కుటుంబ సభ్యుల ఆదరణ నిమిత్తం ప్రార్థించండి.-ఎడిటర్.

## 2011 మే - బైబిల్ క్విజ్ సమాధానాలు

(1) ఎజ్రా10:1,(2) ।దిన.వృ.16:21,(3) యోహాను15:15,(4) నెహెమ్యా9:6,(5) కీర్తన93:5,(6) ॥సమూ13:1,(7) ఆది16:11, (8) యెషయా20:2,(9) అ.కా.11:28,(10) ఆది39:23.

**విజేతలు : శ్రీమతి.బి.అనీమేరి,హైదరాబాద్;  శ్రీ.బి.జీవరత్నం,హైదరాబాద్.**

## 2011 జూన్ - బైబిల్ క్విజ్ ప్రశ్నలు

1.ఏ ద్వీపం వద్ద పౌలు ఓడ పగిలింది?
2.బండ నుండి వచ్చిన జలాన్ని ఏమని పిలిచారు?
3.పేద స్త్రీలకు దుస్తులు సిద్ధం చేసిన స్త్రీ ఎవరు?
4.నేను బాలుడనని ఏ రాజు తన్ను గూర్చి తాను పేర్కొన్నాడు?
5.రోములో పౌలు ఎంతకాలం అద్దె యింటిలో వున్నాడు?
6.ముందుగా సృజింపబడినవి ఏమిటి?
7.బైబిల్‌లో మొదటి కలకనినది ఎవరు?
8.సిద్కియాను రాజును చేసినపుడు అతడి వయస్సు ఎంత?
9.'ప్రభువు ప్రార్థన' ముందుగా ఎచ్చట బోధించబడింది?
10.సంఘంలో మొదటి పరిచారకుడెవరు?

మీ సమాధాన పత్రాలు జూన్ 25వ తేదీలోగా మాకు చేరేటట్లు 5 రూ॥ల రెండు పోస్టల్ స్టాంపులు కూడా మాకు జతచేసి పంపాలి.మా అడ్రస్ : **అద్భుతఘడియ, బైబిల్ క్విజ్,** P.O. Box : 306, **గుంటూరు-522 004. ఇండియా.**

### అద్భుతఘడియ యువతాపథకంలోని YOUNG PARTNERS కు ముఖ్య గమనిక

గతంలో మన అద్భుతఘడియ Young Partners లో చేరిన (ఈ సంవత్సరం చేరినవారుకాదు) వారు మీ ప్రస్తుత ఫోటోలను, మీ ప్రస్తుత వివరాలను మాకు పంపి మీ latest వివరాలను మా Computer లో పొందుపరచటానికి సహకరించమనవి. మీరు ప్రస్తుతం ఏం చేస్తున్నారో, ఎక్కడున్నారో, ఎలా వున్నారో మీ కోసం బలంగా ప్రార్థించే నిమిత్తం మేము తక్షణం మీ ప్రస్తుత వివరాలన్నిటిని తెలుసుకోగోరుతున్నాం.

### మీ బిడ్డలను మన అద్భుతఘడియ YOUNG PARTNERS పథకంలో నేడే చేర్చండి

మీ బిడ్డల బంగారు భవిత నిమిత్తం నేడే మీ పిల్లలను మన అద్భుతఘడియ young partners లో చేర్పించండి. Good News పరిచర్య నిమిత్తం వొక్కొక్కరికి రూ. 2000/-లు కానుకతో పాటు ఆ బిడ్డ నేటి 2 Passport Size ఫోటోలు, పుట్టినదేది, చదువు, వారి జీవితానికి అవసరమైన అక్కరలను వివరంగా మాకు వ్రాసి పంపండి.

**గమనిక :** ఈ కానుక మొత్తానికి 4 కంతులలో కూడా వొక్కొక్కటి రూ. 500/-లు చొప్పున పంపవచ్చును.

### మీ కానుకలు పంపాల్సిన విధానం

Good News Messengers వారి 12 రకాల పరిచర్యల నిమిత్తం మీ చెక్కులు, డ్రాఫ్టులు Good News Messengers పేరు మీద క్రింది అడ్రసుకు పంపండి.

**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్ డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్,**

**ఎల్షద్దాయ్‌చర్చి, 222 కన్నావారితోట 4వ లైన్, గుంటూరు - 522 004. ఆంధ్రప్రదేశ్. ఇండియా.**

**గమనిక : మీ M.O. లు కూడా పై అడ్రసుకు పంపవచ్చును.**

## మీరు GOOD NEWS MESSENGERS కు సహాయపడగలిగే మార్గాలు

1. ప్రతి నెల వొక్క అనాధ బిడ్డకు సహాయం చేయండి. (చిన్న పిల్లలకైతే 600రూ॥లు పెద్ద పిల్లలొక్కక్కరికి 1000రూ॥లు. మీరీ నెల మా House of Hope అనాధ్రశయంలో అనాధ బిడ్డలను కూడా చేర్పించవచ్చును.
2. పదివేల రూ॥లు పంపి వొక టి.వి.కార్యక్రమాన్ని స్పాన్సర్ చేయవచ్చును. మీ ఫోటోలు కూడా పంపండి.
3. అద్భుతఘడియ టి.వి. క్లబ్‌లోచేరి నెల నెల క్రమంగా మీకానుకలు పంపి దైవాశీస్సులు పొందండి.
4. మీ బిడ్డలను పరిచర్యకై 2000రూ॥ల కానుకను పంపి అద్భుతఘడియ యువతా పథకం (young partners plan) లోచేర్పించండి. వారి పుట్టిన తేది వివరాలు మీ వివరాలలో సహా వారి పాస్‌పోర్ట్‌సైజు ఫోటోలు రెండింటిని మాకు పంపండి. ఈ కానుక 4 కంతులలో కూడా పంపవచ్చును.
5. విజయవాడ,నంబూర్ మధ్య తలపెట్టిన ఆధ్యాత్మిక కేంద్రం**'దైవిక మహిమశాల'(ABODE OF GOD'S GLORY)**స్థల కొనుగోలు నిర్మాణం నిమిత్తం మీ చెక్కులు,డ్రాఫ్టులు GOOD NEWS MESSENGERS పేరు మీద రిజిష్టర్డ్ పోస్టులో మాకు పంపండి. కనీసం 10వేల రూ॥లకానుక పంపిన వారి పేర్లు కేంద్రంలో నిక్షిప్తం చేయబడ్తాయ్.

మీ కానుకలు ONLINE ద్వారా క్రింది బ్యాంక్ అకౌంట్‌లకు బదిలీ చేయవచ్చును కానీ ఎంత మొత్తం దేని నిమిత్తం బ్యాంకులో వేసింది మాకు తప్పనిసరిగా మాకు తెలియచేయాలి. లేకుంటే యిక్కడ మాకు వివరాలు తెలియవు.

INDIAN OVERSERAS BANK (IOB)
chandhramouli nager branch-GUNTUR
Account NO.117801000003663
Account Holder: GOOD NEWS MESSENGERS

మీపట్టణంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లేనట్లైతే
STATE BANK OF INDIA (నగరంపాలెం బ్రాంచ్, గుంటూర్)
Account NO. 10145262311
Account Holder:M.S. SANTHAVARDHAN

**అద్భుతఘడియ సుమధుర క్రైస్తవ గీతాల కేసెట్లు, దైవజనులు శాంతవర్ధన్‌గారి సాక్ష్య, దైవసందేశాల కేసెట్లు** కావలసినవారు నేడే మాకు వ్రాయండి.వివరాలకు ఫోన్లు: 8019834285, 0863-2354536

Good News Messengers, EL-SHADDAI Church, D.No.27-7-5,
Kannavari thota 4th Line, GUNTUR-522004,A.P.(INDIA)

## అద్భుతఘడియ సంవత్సరచందా

అద్భుతఘడియ సంవత్సర చందా 200-రూపాయలను నేడే M.O ద్వారా పంపి మీ ఇంటిల్లిపాది ఉజ్జీవింప బడాలని మేము కోరుతున్నాం. 5మంది చందాదారులను చేర్పించిన వారికి ఈ పత్రిక సంవత్సరమంతా ఉచితంగా పంపబడ్తుంది- ఎడిటర్.

## Good News Messengers వారిచే సంపూర్ణ రాత్రిప్రార్థనారాధన

**స్థలం : EL-SHADDAI CHURCH, GUNTUR**

**(కన్నావారితోట 4 వ లైన్, గుంటూర్,ఎల్షద్దాయ్ చర్చిలో)**

**గమనిక:** (రైల్వే స్టేషన్‌కు దగ్గర్లో జిల్లా కోర్ట్ సమీపంలో)

**బిషప్ డా. M.S.శాంతవర్ధన్ గారు ,**

**యితరులు : --**వాక్య సందేశాలందించి మీ జీవితానికవసరమైన స్వస్థతలు, అద్భుతాల నిమిత్తం ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.ఏ భేదమును లేక ప్రజలందరూ వచ్చి పాల్గొని దైవాశీస్సులు పొందమనవి.

**వివరాలకు:** ఫోన్లు: (0863) 2354536,09848113886